ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts
సంపుటి - 02 సంచిక -204 | పేజీలు - 8 వెల - 03/- | ఆదివారం 2 నవంబర్ 2025


# కాశీబుగ్గ ఆలయంలో విషాదం

# తొక్కిసలాట 9 మంది మృతి





## శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ఘోరం

- స్థానిక వేంకటేశ్వరాలయంలో తొక్కిసలాట
- ఏకాదశితో భారీగా తరలివచ్చిన భక్తులు
- 9మంది మృతి..పలువురికి గాయాలు
- క్షతగాత్రలను ఆస్పత్రికి తరలించి చికిత్స
- ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు
- కాశీబుగ్గకు చేరుకున్న మంత్రి అచ్చన్నాయుడు

## రాయ్‌పూర్ సత్యసాయి సంజీవని ఆస్పత్రిని సందర్శించిన మోడీ



**రాయ్‌పూర్, నవంబర్ 01:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌పూర్ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రిని శనివారం ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించారు. బిల్ కౌంటర్ ఊసేలేని ఆస్పత్రులుగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రులలో ఒకటైన ఆసుపత్రి ఇది. ఈ సందర్భంగా చిన్నపిల్లల గుండె సంబంధ మిగతా2లో...

## ఎన్డీయేవి విభజన రాజకీయాలు

### సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లింపు

### ఎన్నికల ప్రచారంలో ప్రియాంక విమర్శలు



**పాట్నా,నవంబర్ 01:** ఎన్నికల్లో గెలిచేందుకు ఎన్డీయే సర్కారు విభజన రాజకీయాలకు పాల్పడుతోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. నకిలీ జాతీయవాదాన్ని ప్రచారం చేస్తోందని విమర్శించారు. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మిగతా2లో...

# వైకాపా ఓ పెద్ద ఫేక్ పార్టీ




**● వారి జీవితమే ఫేక్ అని ఎద్దేవా ● ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో చంద్రబాబు**

**సత్యసాయి,నవంబర్ 1,(రిపబ్లిక్ న్యూస్):** వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ పార్టీకి ఏమీ దొరకటం లేదని.. వారి జీవితమే ఫేక్ అని ఎద్దేవా చేశారు. శనివారం సత్యసాయి జిల్లాలోని పెద్దన్నవారి పల్లిలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పేదలసేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. మాజీ మంత్రి వివేకానంద రెడ్డిని గొడ్డలితో మిగతా2లో...

## తొక్కిసలాట ఘటనపై

# జగన్ దిగ్భ్రాంతి

### - కూటమి ప్రభుత్వ వైఫల్యంగా విమర్శలు



**అమరావతి,నవంబర్ 1,(రిపబ్లిక్ న్యూస్)** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటనపై మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ దుర్ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విచారకరం.. మీడియాలో మిగతా2లో...



# దేశ బలోపేతానికి యువతదే బాధ్యత

### వేమన వర్సిటీ విద్యార్థులతో వెంకయ్యనాయుడు

**కడప,నవంబర్ 1,(రిపబ్లిక్ న్యూస్)**నేటి యువత దేశాభివృద్ధికి కార్యోన్ముఖులు కావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. కడప జిల్లాలోని యోగివేమన విశ్వవిద్యాలయం విద్యార్థులతో ఆయన కాసేపు ముచ్చటించారు. ఆయన మాట్లాడుతూ.. యూనివర్సిటీ విద్యార్థులతో ముచ్చటించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. దేశం బలోపేతం కావాలంటే, యువత తమలో ఉన్న శక్తి సామర్థ్యాలను గుర్తించి, వాటిని సద్వినియోగం చేసుకోవడం అత్యవసరమని చెప్పారు.

# కృత్రిమ మేధ ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాదు

- మానవమేధస్సుకు అది సరితగేది కానేకాదు
- సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత ప్రచారం తగదు
- రాజ్యాంగ విలువలను కాపాడే క్రమంలో ఒత్తిళ్లు ఎదుర్కొంటున్న న్యాయమూర్తులు
- అమరావతి రాజధాని రైతుల పోరాటం అద్వితీయం
- విట్ స్నాతకోత్సవంలో విశ్రాంత జస్టిస్ ఎన్‌వి రమణ



**అమరావతి,నవంబర్ 1,(రిపబ్లిక్ న్యూస్)** కృత్రిమ మేధ వంటి సాంకేతికత అందుబాటులోకి వచ్చినా, మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాదని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అభిప్రాయపడ్డారు. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న విద్వేషపూరిత ప్రచారంపై ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ విలువలను కాపాడే క్రమంలో న్యాయమూర్తులు ఒత్తిళ్లు, వేధింపులు ఎదుర్కొన్నారని... కొందరు బదిలీ అయ్యారని, సంబంధం లేకపోయినా మిగతా2లో...



# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

### - కెనడా, ఫ్రాన్స్ ప్రతినిధులకు సిఎం వినతి

**హైదరాబాద్,నవంబర్ 1,(రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా ప్రతినిధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించారు ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనర్‌కు వివరించారు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్‌కి సీఎం విజ్ఞప్తి చేశారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్మిగతా2లో...

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# కాశీబుగ్గ ఆలయంలో విషాదం

**శ్రీకాకుళం,నవంబర్ 1,(రిపబ్లిక్ న్యూస్)** శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో ఘోరం జరిగింది. కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు మృతి చెందారు. కార్తీక మాసం ఏకాదశి శనివారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. ఈ సమయంలో అకస్మాత్తుగా జనసందోహం పెరగడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ తొక్కిసలాటలో పలువురు భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో ఆలయ పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతుంది. పోలీసులు సంఘటన జరిగిన ఆలయానికి చేరుకుని పరిస్థితిని నియంత్రించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఆలయ భద్రతా ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఉందా అనే దానిపై కూడా దర్యాప్తు కొనసాగుతుంది. ఈ తొక్కిసలాట ఘటనపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరా తీశారు. అయితే, తిరుమలలో దర్శనం కాలేదని సొంతంగా పండా కుటుంబం పదేళ్ల క్రితం 12 ఎకరాల భూమిలో ఈ కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈరోజు కార్తీకమాసంలో వచ్చే ఏకదశి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో రావడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో రెయిలింగ్ ఊడిపోయివడంతో కిందపడ్డారు. దీంతో పిల్లలతో సహా తొమ్మిది మంది చనిపోయారు. ఆలయం దగ్గర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. ఘటనాస్థలిలో సహాయచర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదంలో ఏడుగురు ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 8 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. సుమారు 25 మంది గాయపడినట్లు సమాచారం. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులను వై.చిన్నమ్మ, ఆర్.విజయ, ఎం.నేలమ్మ, డి.రాజేశ్వరి, సీహెచ్ పశోధామిగా గుర్తించారు. మరికొందరి వివరాలు తెలియాల్సి ఉంది.శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచివేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. 'ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించా లని అధికారులను ఆదేశించాను. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించా ల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరాను' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించిన ఆయన.. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన తనను బాగా కలచివేసింది.. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. ఈ తొక్కిసలాటలో గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయ తొక్కిలాట దుర్ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన గురించి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందచేయాలని అధికారులకు ఆదేశం.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలగా అండగా ఉంటుందని హోం మంత్రి అనిత హామీ ఇచ్చింది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన కలచివేసింది. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి మేలైన సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించాననని అన్నారు. ఆలయ తొక్కిసలాట ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నాలుగేళ్ల క్రితం ఈ ఆలయ నిర్మాణాన్ని ధర్మకర్త హరిముకుంద్‌పండా ప్రారంభించారు. 12 ఎకరాల సొంత భూమిలో ఈ ఆలయ నిర్మాణం జరిగింది. సుమారు రూ.20 కోట్లతో దీనిని నిర్మించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో మే నుంచి దర్శనాలు ప్రారంభమయ్యాయి. ప్రతి శనివారం ఈ ఆలయానికి భారీగా భక్తులు తరలివస్తారు.

# వైకాపా ఓ పెద్ద ఫేక్ పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

చంపి తనపై నెట్టేశారని ఫైర్ అయ్యారు సీఎం చంద్రబాబు. సాక్షిలో గుండెపోటు అని వస్తే తానూ నమ్మేశానని.. తానెప్పుడూ రాగద్వేషాలతో పనిచేయని స్పష్టం చేశారు. ఓ సర్కిల్ ఇనస్పెక్టర్‌ని దగ్గర పెట్టుకుని రక్తం పడిన గదిని కడిగేశారని... ఆధారాలు చెరిపేశారని విమర్శించారు. వివేకా కుమార్తె ఫిర్యాదు చేసిన తర్వాత అప్పుడు గొడ్డలి పోటని ప్లేటు ఫిరాయించారని మండిపడ్డారు. వివేకా హత్య ఘటనలో ఏమరుపాటుకు గురయ్యామని చెప్పుకొచ్చారు. కోడికత్తి డ్రామా, గులకరాయి డ్రామాలు ఆడారని విమర్శించారు. అలాంటి వాళ్లకు రాజకీయాలు చేసేందుకు అర్హత ఉందా..? అసలు వారికి పార్టీగా ఉండే అర్హత ఉందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజల ప్రయోజనాలకు నష్టం జరుగుతుందని అనుకుంటే ఎంతటి వారినైనా ఢీ కొంటానని స్పష్టం చేశారు. రాయలసీమ ఫ్యాక్షన్‌ను, హైదరాబాద్‌లో మత విద్వేషాలు, నక్సల్స్ సమస్యనూ అణచివేశానని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు.అందుకే నక్సల్స్ అలిపిరిలో తనపై క్లైమోర్‌మైన్స్ పేల్చారని చెప్పుకొచ్చారు. నేరస్తులే రాజకీయ పార్టీ పెట్టి రాజకీయ అండతో నేరాలు చేస్తూ ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కర్నూలులో బస్సు దగ్ధం ఘటన జరిగితే అందులోనూ ఫేక్ ప్రచారాలకు తెరదీశారని ఫైర్ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి ఒడిశాలో బస్సు రిజిస్ట్రేషన్ చేసి హైదరాబాద్ నుంచి బెంగుళూరు మధ్య నడుపుతున్నారని తెలిపారు. ఏపీలో ప్రమాదం జరిగితే దానిపై కూడా ఫేక్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి ఫేక్ వ్యక్తులు దుష్ప్రచారం చేస్తుంటే ప్రతీ రోజూ చెప్పుకోవాలా..? అని ఆగ్రహించారు. వైసీపీకి ఓ పాంప్లెట్ ఉందని... ఓ ఛానల్ కూడా ఉందని... కానీ ఆ వ్యక్తులు బయటకు వచ్చి తమకు ఛానల్ లేదని, పేపర్ లేదని ఫేక్ ప్రచారం చేసుకుంటున్నారని సీఎం చంద్రబాబు ఎద్దేవా చేశారు.వాహనాల రిజిస్ట్రేషన్ల అంశంపైనా కేంద్ర ప్రభుత్వానికి కూడా ఓ లేఖ రాస్తానని చెప్పుకొచ్చారు. పేపర్, ఛానల్ ద్వారా శవరాజకీయాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. మరో ఘటనలో కమ్మ కాపు మధ్య కుల విద్వేషాలు రగిల్చేలా ప్రయత్నాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. వాళ్లు నిద్రలేస్తే చాలు దుష్ప్రచారానికి తెగబడుతూ ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతి రోజూ తమ ప్రభుత్వంపై బురద వేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఇక ఏమాత్రం ఉపేక్షించబోనని... అడుగడుగునా సీసీ కెమెరాలు, ఆధారాలు ఉన్నాయని... అన్నిటినీ బయటపెడతామని హెచ్చరించారు. అమాయకులను మోసం చేస్తూ కులం, మతం, ప్రాంతం పేరుతో జగన్ అండ్ కో చిల్లర రాజకీయాలు చేస్తున్నారని సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కృత్రిమ మేధ ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాదు

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ కుట్రలకు బలయ్యారని ఆవేదన వెలిబుచ్చారు. బాధ్యతగా పని చేయటం కూడా కొన్నిసార్లు వ్యక్తిగతమైన బాధగా మిగిలిపోతుందన్నారు. రాజధాని అమరావతి కోసం పోరాటం చేసిన రైతులకు న్యాయం చేసే క్రమంలో న్యాయమూర్తులు కూడా ఇబ్బందులకు గురయ్యారని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అలాంటి క్లిష్ట సందర్భాల్లో న్యాయమూర్తులు, న్యాయవాదులు రాజ్యాంగానికి అనుగుణంగా పనిచేశారని గుర్తు చేశారు. అమరావతిలోని విట్ యూనివర్సిటీ ఐదో స్నాతకోత్సవంలో పాల్గొన్న జస్టిస్ ఎన్వీ రమణ .. యూనివర్సిటీలో చదివి ప్రతిభ చూపిన విద్యార్థులకు పతకాలు, పట్టాలు అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కృత్రిమ మేధ వంటి సాంకేతికత మనుషులకు ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాబోదని అభిప్రాయపడ్డారు. ఎంఐటీ తాజా అధ్యయనం ప్రకారం, జనరేటివ్ ఏఐను తమ వ్యాపారాల్లో ప్రవేశపెట్టిన సంస్థల్లో 95 శాతం విఫలమయ్యాయని.. 5 శాతం సంస్థలు మాత్రమే ఆదాయం పెంచుకున్నాయని తెలిపారు. కృత్రిమ మేధస్సు అనేది మానవ మేధస్సుకు ఒక సాధనం మాత్రమేనని స్పష్టం చేశారు. పూర్తిగా ఏఐ మీద ఆధారపడితే మానవ ఆలోచనా శక్తిని కోల్పోతామన్నారు. కృత్రిమ మేధస్సును భావోద్వేగాలతో సమతుల్యం చేయకుంటే మానవ జీవితం, గౌరవం కూడా వస్తువులా మారిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇక రాజధాని అమరావతి గురించి మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి ప్రాంతమంతా తనకు పరిచయమేనని.. దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో కృష్ణా నదిలో ఉన్న దీవుల్లో రహస్య సమావేశాలు నిర్వహించిన విషయం గుర్తు చేసుకున్నారు. ఈ గడ్డ తనను ఎంతగానో ప్రభావితం చేసిందని, ఎన్నో పాఠాలు నేర్పిందని... ఇక్కడి ప్రజల నుంచి ఎప్పుడూ స్ఫూర్తి పొందుతానని తెలిపారు. రాజధానిని నిలబెట్టుకోవటం కోసం ఈ ప్రాంత రైతులు చేసిన పోరాటాన్ని జస్టిస్ రమణ ప్రత్యేకంగా ప్రస్తావించారు. వారసత్వంగా వచ్చిన భూమిని రాజధాని కోసం త్యాగం చేసిన రైతులు... అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా రో÷-డడెక్కారని, పోరాటంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అమరావతి వీధుల్లో జరిగిన ఉద్యమం స్వాతంత్ర్యం తర్వాత దక్షిణ భారతదేశంలో జరిగిన అతి పెద్ద, సుదీర్ఘ పోరాటమని అభివర్ణించారు. ప్రభుత్వ యంత్రాంగాల నుంచి ఒత్తిళ్లు వచ్చినా ఓర్పు, సహనం, నిబద్ధతతో వెనుకడుగు వేయని అమరావతి రైతుల ధైర్యానికి వందనం చేస్తున్నట్లు చెప్పారు. న్యాయవ్యవస్థపై నమ్మకం ఉంచిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. పాలన అనేది నిరంతర పక్రియ అని, అధికారం మారినప్పుడు విధానాల్ని మార్చటం తప్పని జస్టిస్ రమణ స్పష్టం చేశారు. అలా చేస్తే వృద్ధి ఆగిపోవటంతో పాటు ప్రజలు ఇబ్బందులు పడతారని తెలిపారు. అధికార వ్యవస్థను ప్రతీకార రాజకీయాల కోసం ఉపయోగించకూడదని వ్యాఖ్యానించారు.

# పాక్‌కు అనుకూలంగా సీఎం వ్యాఖ్యలు

- కాంగ్రెస్‌ంది ముందునుంచీ ఇదే ధోరణి
- ఎక్స్ వేదికగా మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్ 1,(రిపబ్లిక్ న్యూస్)**

పాకిస్థాన్ మీద కాంగ్రెస్ పార్టీ ప్రేమ, అభిమానం అజరామరమని.. గురువు నుంచి శిష్యుడి దాకా అదే వ్యామోహం అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి స్పందిస్తూ.. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్‌ను చులకన చేస్తూ భారతీయ సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా



మారిపోయిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతూ భారత ఆర్మీని అగౌరవ పరుస్తున్నామనే సోయి లేకుండా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వైపుకు స్టాండ్ తీసుకొని శత్రుదేశం భాషలో మాట్లాడుతూ శత్రువుల మాటలను సిగ్గు లేకుండా వల్లెవేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రాజ్యాంగబద్ధ హోదాలో ఉండి కూడా నిజానిజాలు తెలియకుండా, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రికి తెలియని విషయం ఏంటంటే.. పాకిస్థాన్ భూభాగంలో దాక్కున్న ఉగ్రవాదులను, వారి స్థావరాలను భారత గైడెడ్ క్షిపణులు విజయవంతంగా మట్టుబెట్టాయని.. 11 ఎయిర్ బేస్‌లను పూర్తిగా ధ్వంసం చేశాయన్నారు. ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తెలుసుకుని మాట్లాడాలని కిషన్ రెడ్డి హితవుపలికారు.

# రాయ్‌పూర్ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రిని సందర్శించిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

శస్త్రచికిత్సలకు ప్రత్యేకమైన ఈ ఆస్పత్రిలో ఆపరేషన్లు పూర్తయి ఆరోగ్యంగా ఉన్న చిన్నారులతో పీఎం సమావేశమయ్యారు. తొలుత ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధానిని వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్ వ్యవస్థాపకులు సద్గురు మధుసూదన్ సాయి ఆహ్వానం పలికారు. అనంతరం సత్యసాయి ఆస్పత్రుల ఛైర్మన్ శ్రీనివాసన్ ప్రధానికి సత్యసాయి చిత్ర పటాన్ని అందజేశారు. ముందుగా ప్రధాని భగవాన్ సత్యసాయి బాబా విగ్రహానికి మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం చికిత్స పొందిన చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో మోదీ ప్రత్యేకంగా ముచ్చటించారు. వారి ప్రశ్నలకు ఓపిగ్గా సమధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ క్రికెటర్, సత్య సాయి సంజీవనీ హాస్పటల్స్ ట్రస్టుల్లో ఒకరైన సునీల్ గవాస్కర్ పాల్గొన్నారు.

# ఎన్డీయేవి విభజన రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

మళ్లించలేకపోవడంతోనే.. ఓట్ల చోరీకి పాల్పడుతోందని భాజపాపై మండిపడ్డారు. ఓట్ల తొలగింపు అనేది హక్కుల ఉల్లంఘనతో సమానమని పేర్కొన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బెగుసరాయ్‌లో తన తొలి ప్రచార సభలో ఈమేరకు ప్రసంగించారు. దేశాభివృద్ధికి బిహార్ ఎంతో దోహద పడిందని, రాష్ట్రాభివృద్ధి విషయంలో మాత్రం వెనుకబడిపోయిందన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీలను భాజపా నేతలు విమర్శిస్తున్నారు. నిరుద్యోగం, వలసల వంటి అసలైన సమస్యలను పట్టించుకోవడం లేదు. విభజన రాజకీయాలు చేస్తున్నారు. అయినప్పటికీ.. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేకపోయారు. అందుకే ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. ఎన్డీయే వాగ్దానాలు చూసి మోసపోవద్దని ఓటర్లకు సూచించారు. బిహార్‌లో డబుల్ ఇంజిన్ సర్కారు లేదని, ప్రతిదీ దిల్లీ నుంచి నియంత్రిస్తారని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఎన్డీయే పాలనలో ప్రైవేటీకరణ పెద్దఎత్తున జరుగుతోందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ కొందరికి అప్పగించారని ఆరోపించారు. అంతకుముందు పట్నా విమానాశ్రయంలో ఆమె మీడియా తో మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భాజపా కోటి ఉద్యోగాల హామీపై స్పందిస్తూ.. ఇన్నేళ్ల పాలనలో ఏం చేసిందని ప్రశ్నించారు.

# సోమవారం నుంచి ధాన్యం కొనుగోళ్లు

**అమరావతి,నవంబర్ 01:** ఏపీలో ధాన్యం రైతులకు కూటమి సర్కార్ శుభవార్త తెలిపింది. సోమవారం నుంచి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. మంత్రి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. రైతులు ధాన్యం వివరాల నమోదుకు 7337359375 వాట్సాప్ నంబర్‌ని వినియోగించుకోవాలని సూచించారు మంత్రి నాదెండ్ల మనోహర్. రైతులు ఈ వాట్సాప్ నంబర్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మార్గనిర్దేశర చేశారు. 2025 నుంచి 2026 వరకు ఖరీఫ్‌లో 51 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఏపీవ్యాప్తంగా 3,013 రైతు సేవా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఏపీ వ్యాప్తంగా 2,061 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత 24 గంటల నుంచి 48 గంటల్లోపే... రైతుల ఖాతాల్లోకి ధాన్యం సొమ్ము జమయ్యేలా చర్యలు చేపట్టామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# తొక్కిసలాట ఘటనపై జగన్ దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం మేరకు 10 మంది వరకు మరణించారని తెలుస్తోంది.. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలి.. సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని మా పార్టీకి చెందిన నాయకులను ఆదేశించాను.. తిరుపతిలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు మరణించారు.. అలాగే, సింహాచలంలో జరిగిన దుర్ఘటనలో మరో ఏడుగురు మరణించారు.. ఇప్పుడు కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట కారణంగా ఇప్పటి వరకూ 10 మంది మరణించారని మీడియా ద్వారా సమాచారం వస్తోంది అని జగన్ అన్నారు. ఇక, ఈ 18 నెలల కాలంలో వరుసగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ కూటమి ప్రభుత్వం సరైన జాగ్రత్తలు తీసుకోవడం లేదన్నది అర్థం అవుతోంది అని మాజీ సీఎం జగన్ పేర్కొన్నారు. పూర్తి నిర్లక్ష్యంతో వ్యవహరిస్తూ భక్తుల ప్రాణాలను బలి తీసుకుంటున్నారు.. చంద్రబాబు అసమర్థ పాలనకు నిదర్శనం ఇది అని విమర్శించారు. ఇకనైనా కళ్లుతెరిచి తప్పులను సరిదిద్దుకోవాలని తెలిపారు.

# దేశ బలోపేతానికి యువతదే బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

మన మహనీయులు, ముఖ్యంగా నవభారత నిర్మాత సర్దార్ పటేల్ వంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.యువత తమ వ్యక్తిత్వాన్ని మెరుగ్గా తీర్చిదిద్దుకోవడానికి, యోగి వేమన బోధనలు మార్గదర్శకాలని పేర్కొన్నారు. సరళమైన పదాలతో పద్యాల ద్వారా ఆయన బోధించిన జీవిత సత్యాలను ఆకళింపు చేసుకుంటే ఉన్నతమైన వ్యక్తి త్వం రూపుదిద్దుకుంటుందని దిశానిర్దేశర చేశారు. యువత మాతృభాష, భారతీయ సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కాగా ఇవాళ ఆయన కడపకు చేరుకున్నారు. ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ జేసీ అదితి సింగ్, అదనపు ఎస్పీ ప్రకాష్ బాబు ఆయనకు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. కాసేపు విశ్రాంతి తీసుకున్న తరువాత యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

టెక్నాలజీ సెంటర్స్‌లోనూ పెట్టుబడుల పెట్టడానికి ముందుకు రావాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్ , ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, కారెన్, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫ్రాన్స్ కాన్సులెట్ జనరల్ మార్క్ లామీ బృందం మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్‌లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృంద సభ్యులని సీఎం కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మోద్ మిక్వా, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో అమ్మవారికి లక్షపుష్పార్చన

**యాదగిరి గుట్ట,నవంబర్ 1,(రిపబ్లిక్ న్యూస్)**ప్రముఖ పుణ్య క్షేత్రంమైన యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిధిలో శనివారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని అమ్మవార్లకు ఉత్సవ మూర్తులకు వివిధ రకాల పుష్పాలతో లక్ష పుష్పార్చన పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు. వివిధ రకాల పుష్పాలతో స్వామివారికి అర్చన చేశారు. ప్రత్యేక మంగళహారతితో స్వామివారిని కొలిచారు. లక్ష పుష్పార్చన పూజలను ప్రతి మాసంలో శుద్ధ ఏకాదశి, బహుళ ఏకాదశి రోజున నిర్వహించడం ఆనవాయితీ వస్తుందని అర్చకులు తెలిపారు. ఈ పుష్పార్చన పూజలో స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదే విధంగా కార్తికమాసం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు దీపారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కర్నూలు ఉత్సవ్-2025 కు ఘనమైన శ్రీకారం

## ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా టీజీవీ కళాక్షేత్రం ఆధ్వర్యంలో సాంస్కృతిక ర్యాలీ ప్రారంభం

## ముఖ్యఅతిథిగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 1)**
ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని టీజీవీ కళాక్షేత్రం, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక తెలుగు నాటక రంగ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కర్నూలు ఉత్సవ్ 2025 ర్యాలీని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ప్రారంభించారు.
ఈ ర్యాలీ కర్నూలు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి సి క్యాంపు సెంటర్లో ఉన్న టీజీవీ కళాక్షేత్రం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, రాష్ట్ర సాంస్కృతిక నాటక రంగా అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, పారిశ్రామికవేత్త బివి రెడ్డి, విద్యాసంస్థల అధినేత జి పుల్లయ్య, తెలంగాణ రిటైర్డ్



డిజిపి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ "ఆంధ్ర రాష్ట్రం అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలితంగా ఆవిర్భవించింది. ఆయన త్యాగం అన్ని సామాజిక వర్గాలకూ ప్రేరణ" అని పేర్కొన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో పొట్టి శ్రీరాములు విగ్రహం, మ్యూజియం నిర్మాణం చేపడుతోందని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కోటి రూపాయలు విరాళంగా ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు.
వారం రోజులపాటు జరుగనున్న కర్నూలు ఉత్సవ్లో నగర చరిత్ర, కళా సంపద, సాంస్కృతిక వైభవం ప్రతిబింబించే కార్యక్రమాలు జరగనున్నాయని, ప్రజలందరూ పాల్గొని కళాకారులను ప్రోత్సహించాలని ఆయన కోరారు.

# ఓర్వకల్లు గ్రామంలోని స్థానిక సమస్యలను పరిష్కరించండి

**ఓర్వకల్ ప్రతినిధి ,నవంబర్ 1,(రిపబ్లిక్ న్యూస్)**
శనివారం,ఓర్వకల్లు లోని ప్రధాన రోడ్డును సైడు కాలువలను నిర్మించాలి,బైరెడ్డి కాలనీలో రోడ్డు ఇరువైపులా ప్రధాన కాలువలు నిర్మించాలి,మురికి కాలువలో ఉన్న పైపులైను తొలగించి పైన వేయాలి
సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న డిమాండ్,శనివారం నాడు ఓర్వకల్లు గ్రామంలోని స్థానిక సమస్యలను పరిష్కరించాలని గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న మండల నాయకులు రామకృష్ణ స్థానికులు మున్నా పుల్లయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా బి నాగన్న మాట్లాడుతూ ఓర్వకల్లు ప్రాంతం పారిశ్రామిక హబ్బుగా మారడంతో గ్రామంలో వేలాదిమంది ఇతర రాష్ట్రాలు ఇతర జిల్లాల కార్మికులు ప్రజలు



పెరిగిపోయారని వాటికనుగుణంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని అయితే ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం గ్రామంలో రోడ్లు కాలువలు మురుగు సమస్య పరిష్కరించడంలో తీవ్రంగా విఫలం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా తయారై అనేక సంవత్సరాలుగా వాహనదారులు విద్యార్థులు కార్మికులు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా నిమ్మకు నీరెత్తినట్టు వివరిస్తున్నారని విమర్శించారు వర్షం పడితే ఆ రోడ్డులో వెళ్లే పాదాచార్యులు క్రింద పడుతూ లేస్తూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు మరియు బైరెడ్డి కాలనీలో ప్రధాన రోడ్డుకు ఇరువైపులా కాలువలు లేకపోవడంతో మురికి నీరు ప్రవహిస్తుందని ఆ మురికి నీటిలోనే మంచినీళ్ల పైపులైన్ ఉందని దీనివల్ల ప్రజలు రోగాల పాలవుతున్నారని చెత్తాచెదారం విపరీతంగా పేరుకుపోతుందని అన్నారు తక్షణమే గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటన్నిటినీ గుర్తించి పారిశ్రామిక హక్కుగా ఉన్న ఓర్వకల్లు లో రోడ్ల నిర్మాణం చేపట్టి సైడ్ కాలువలు నిర్మించి మంచినీటి సమస్య చెత్త సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కడుమూరు నాగేశ్వరావు స్థానికులు తదితరులు పాల్గొన్నారు

## పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**ఎమ్మిగనూరు, నవంబర్, 1,(రిపబ్లిక్ న్యూస్)**
పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యేగోనేగండ్ల మండలం కన్నూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవ్వ తాతలకు దివ్యాంగులకు పింఛన్లు అందజేశారు. కన్నూర్ మాచాపురం చెరువులో నీరు నింపి గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. అలాగే ఫిల్టర్ నీళ్ల షెడ్డును కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ పరిసరాలను సందర్శించి ప్రజల సమస్యపై సమావేశ కార్యక్రమం నిర్వహించారు. సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## పాణ్యం మాజీ ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన పందిపాడుశివశంకర్ రెడ్డి



**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్)**శనివారం, వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి ని గ్రామ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారితో మాట్లాడుతూ పార్టీలో కష్టపడే కార్యకర్తలకు పదవులు వస్తాయి. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాటసాని రాంభూపాల్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు,కార్పొరేటర్లు ,పందిపాడు గ్రామ నాయకులు,గ్రామ ప్రజలు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలన

## చారుపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ -పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**శ్రీ సత్యసాయి నల్లమాడ, నవంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో పేదలకు పెన్షన్ల పంపిణీతో ఈరోజు పండుగ వాతావరణం నెలకొందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజవర్గంలో నల్లమాడ మండలంలోని చారుపల్లి , బడావాండ్లపల్లి , రెడ్డిపల్లి, కొత్తపల్లి తండా ,వెళ్ళమద్ది , కొండకింద తండా గ్రామాల్లో శనివారం పర్యటించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమన్నారు. కూటమి ప్రభుత్వంలో దేశంలోనే అధిక పెన్షన్ మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే పెన్షన్లు రెట్టింపు స్థాయిలో పెంచడంతో ప్రజల మోహాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయన్నారు. గత ఎన్నికల ముందు టిడిపి ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చిందని గుర్తు చేశారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి ఇంట్లో చదివే విద్యార్థికి ఏటా రూ. 13 వేలు, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏటా విడతల వారిగా రూ. 20 వేలు రైతుల ఖాతాలో జమ చేస్తున్నారనారు. ఏడాదికి మహిళలకు




మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ, రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామన్నారు. పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలనే ఉద్దేశ్యంతో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏపీని అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చారని తెలిపారు. నేడు చంద్రబాబు నాయకత్వంలో ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ప్రజలకు మంచి సుపరిపాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం



చేశారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం వల్ల ఆంధ్రప్రదేశ్ కు తీవ్ర నష్టం జరిగిందని వెల్లడించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్ర అభివృద్ధిని తన భుజ స్కందాలపై వేసుకొని అభివృద్ధి లో పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జన సేన నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్, మైలే శివశంకర్, ఎల్ఐసి నరసింహులు, గడ్డం రమణారెడ్డి, సుధాకర్ రెడ్డి ,రమణ రెడ్డి ,కేశవ రెడ్డి, చిదంబరం రెడ్డి ,బుట్టి నాగభూషణం, కనుముక్కల లక్ష్మన్న , శ్రీరాములు,నారాయణ స్వామి, లక్ష్మీనారాయణ, మహేశ్వర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అరవింద్ , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మణి కుమారి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలకుభూమి పూజ నిర్వహించిన యెగ గురువు వస్తే పల్లి కుటుంబీకులు


**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్)** శనివారం నాడు ఓర్వకల్లు మండలం శకునాల గ్రామంలో శివాలయం, వెంకటేశ్వర స్వామి, ఆంజనేయస్వామి, దేవాలయాలకు భూమి పూజ నిర్వహించారు, దాతలు యెగా గురువు వుస్తేపల్లి పుల్లయ్య, ధర్మపతి విజయలక్ష్మి, విసి హరికృష్ణ, ధర్మపతి అలేఖ్య మరియు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, పెద్ద ఎత్తున భూమి పూజలో పాల్గొనడం జరిగింది, గ్రామస్తులు వస్తే పల్లి వారి కుటుంబీకులకు స్వాగతం పలికారు

## ఆధునిక సాంకేతిక ఆలోచనలతో ప్రజలకు మెరుగైన వైద్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం: నంద్యాల ఎంపీ




**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్)**
ఆధునిక సాంకేతిక, నూతన ఆలోచనలతో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని ప్రముఖ రేడియాలజిస్ట్, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం విశాఖపట్నంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఇండియన్ రేడియాలాజిస్ట్, ఇమేజింగ్ అసోసియేషన్ 11వ రాష్ట్ర కాన్ఫరెన్స్- 2025 లో ముఖ్య అతిథిగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అంతటా ఉన్న రేడియాలజీ నిపుణులు ఒకే వేదికపై కలిసి ఆరోగ్యరంగ అభివృద్ధి కోసం చర్చించడం నిజంగా ప్రేరణనిచ్చే విషయం అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు ఆరోగ్య సేవలలో కొత్త సాంకేతికతలు, నూతన ఆలోచనలతో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో వైద్యరంగంలో అనేక సంస్కరణలు తెచ్చారని, ఐ ఆర్ ఐ ఏ లక్ష్యం కూడా అదేనని ఆమె అభినందించారు.

# ప్రభుత్వ అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలి

## ఎసిబి అధికారులమంటూ వచ్చే ఫేక్ ఫోన్ కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, నవంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):**ప్రభుత్వ అధికారులు తమ విధులను పారదర్శకంగా నిర్వహించి అవినీతి నిర్మూలనలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన 2025 విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డీఆర్ఓ రాము నాయక్, ఎసిబి అధికారులు కృష్ణయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో ఎటువంటి అవినీతి చోటు చేసుకోకుండా ఉండే దిశగా ప్రతి ఒక్క అధికారి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో మొత్తం 122 శాఖల్లో అవినీతి నిరోధక శాఖ (%ూజదీ%) కూడా ఒక ముఖ్యమైన విభాగమన్నారు. ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు అందించాల్సిన సేవలు పారదర్శకంగా అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఎవరైనా తప్పు దారిలో వెళ్తే వారిని సరైన మార్గంలో నడిపించడంలో ఎసిబి కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఏ శాఖలోనైనా ఒకరిద్దరు ఉద్యోగులు అవినీతికి పాల్పడితే, దాని చెడు ప్రభావం మొత్తం శాఖకు మోపడం వల్ల ప్రజల్లో ఆ శాఖపై ప్రతికూల అభిప్రాయం ఏర్పడే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ చార్టర్ ప్రదర్శించి, ప్రజలకు అందించే ప్రతి సేవకు అవసరమైన సమయం, విధానం స్పష్టంగా చూపించాలన్నారు. అలాగే, ప్రతి ఉద్యోగి తమ వార్షిక రహస్య నివేదికలు మరియు ఆదాయ వివరాలను సమయానికి సమర్పించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, "ఎసిబి అధికారులమంటూ ఫేక్ ఫోన్ కాల్స్ చేసి డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నించే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ నగదు చెల్లించకూడదని, ఆన్లైన్ ద్వారా కూడా చెల్లింపులు చేయరాదు" అని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లాస్థాయి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కార్తీక ఏకాదశితో ఆలయాల్లో రద్దీ

యాదగిరిగుట్ట,: కార్తిక మాసం శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ మహా విష్ణువు ఆలయాల వద్ద భక్తుల తాకిడి కనిపించింది. 'ఓం నమో భగవతే వాసుదేవాయ' అన్న నామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మారుమోగాయి. యాదగిరిగుట్టతో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని వైష్ణవాలయాల్లో రద్దీ నెలకొంది. దీనిని చిలుకు ఏకాదశి కూడా అంటారు. దీంతో హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లోని అన్న వైష్ణవాలయాల్లో రద్దీ నెలకొంది. యాదాద్రితో పాటు రత్నగిరి, నగరంలోని టిటిడి వెంకటేశ్వరాలయాలు, పాతబస్తీ రంగనాథ ఆలయంలో రద్దీ కనిపించింది. శ్రీకాకుళం జిల్లా, జలుమూరు మండలం, చిన్నదూగం కూడలిలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకునేందుకు కోటబొమ్మాళి, జలుమూరు, నరసన్నపేట మండలాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో స్వామిని దర్శించుకునేందుకు బారులు తీరారు. స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆమదాలవలస మండల ప్రాంతాల్లోనూ విష్ణు, శివ ఆలయాల్లో ఏకాదశి సందర్భంగా శనివారం భక్తులు పోటెత్తారు.

# నెరవాటి హాస్పిటల్ లో అలర్జీ, వర్టిగో అత్యాధునిక క్లినిక్ ల ప్రారంభం

**ప్రారంభించిన డాక్టర్ రవి కృష్ణ,డాక్టర్ మధుసూదనరావు -ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రప్రథమంగా ఏర్పాటు**

**ఏ అలర్జీతో ఇబ్బంది పడుతున్నారో నిర్దిష్టంగా తెలుసుకోవచ్చు: డాక్టర్ వినోద్ -వర్టిగో తో బాధపడే వారికి గొప్ప వరం: డాక్టర్ అరుణకుమారి**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):** పద్మావతి నగర్ లో ఉన్న నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో శనివారం ఆసుపత్రి నిర్వాహకులు చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు డాక్టర్ నెరవాటి

వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రప్రథమంగా ఏర్పాటు చేసిన అలర్జీ, వర్టిగో అత్యాధునిక క్లినిక్ లను ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ వివిధ రకాల అలర్జీలతో చర్మ, శ్వాసకోశ ఇబ్బందులు పడే వారికి ఏ అలర్జీతో బాధపడుతున్నారో నిర్దిష్టంగా తెలుసుకొని సంబంధిత వైద్యం చేయడానికి తమ అలర్జీ క్లినిక్ లో అత్యాధునిక పరికరాలు, సాంకేతిక నిపుణులు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా వర్టిగో అంటే తరచు కళ్ళు తిరగడం, కింద పడిపోవడం వంటి ఇబ్బందులు ఉన్నవారికి వర్టిగో క్లినిక్ లో సంబంధిత కారణాలు తెలుసుకొని దానికి అనుగుణమైన వైద్యం చేయడానికి ఆస్కారం ఉంటుందన్నారు.

వర్టిగో క్లినిక్ ను జాతీయస్థాయిలో సేవలు అందిస్తున్న న్యూరో ఈక్విలిబ్రియం సంస్థతో, అలర్జీ క్లినిక్ ను ఏవెక్సియా సంస్థతో కలిసి ఏర్పాటు చేసామన్నారు.వర్టిగో క్లినిక్ లో వర్టిగో స్పెషలిస్ట్ డాక్టర్ అంజు పిల్లై, సాంకేతిక నిపుణులు తపస్వి , అలర్జీ క్లినిక్ లో ప్రబీర్ పట్నాయక్, భాష లు సేవలందిస్తారని తెలిపారు. డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ



అలర్జీతో బాధపడే వారి సంఖ్య పెరిగిపోతున్న నేపథ్యంలో ఈ క్లినిక్ లు నంద్యాల ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నెరవాటి ఆసుపత్రి నిర్వాహకురాలు డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ గగన్, పారిశ్రామికవేత్త నెరవాటి సత్యనారాయణ, ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూధన రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర నాయకులు డాక్టర్ అనిల్ కుమార్, ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, ఐఎంఏ నంద్యాల నూతన అధ్యక్ష



కార్యదర్శులుగా ఎన్నుకోబడ్డ డాక్టర్ శ్రీనివాసరావు డాక్టర్ మహమ్మద్ రఫీ, సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ నెట్ల మహేశ్వరరెడ్డి,మహిళా వైద్యులు డాక్టర్ నర్మద, డాక్టర్ మాధవి, డాక్టర్ హరిత, డాక్టర్ లలిత, డాక్టర్ రాధిక జ్యోతి, డాక్టర్ ఆరీఫా బాను, డాక్టర్ తనూజ అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు పాల్గొన్నారు.

## ఆంధ్ర అవతరణ దినోత్సవం అమరజీవి పొట్టి శ్రీరాములు కు నివాళి

**నివాళులర్పించిన లయన్స్ క్లబ్, కళారాధన, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు**

**అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం: డాక్టర్ రవి కృష్ణ**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):**శనివారం ఆంధ్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని కళారాధన కార్యాలయంలో నంద్యాల లయన్స్ క్లబ్, కళారాధన, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కళారాధన ప్రధాన కార్యదర్శి, దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ 1956లో పొట్టి శ్రీరాములు 58 రోజులు నిరాహార దీక్ష చేసి అమరులైన తరువాత దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. తెలుగువారికి ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలని, దేశంలో ప్రత్యేక గుర్తింపు ఉండాలని పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయం, భావితరాలకు స్ఫూర్తిదాయకం అన్నారు. అమరావతిలో కూటమి ప్రభుత్వం పొట్టి శ్రీరాములు భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అవిదేల జనార్దన్, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పీ. వి. రమణయ్య, కళారాధన కార్యవర్గ సభ్యుడు శివరామిరెడ్డి,నాగలింగేశ్వర రెడ్డి,లయన్స్ క్లబ్ సభ్యులు వాసు, కార్యాలయ కార్యదర్శి మధు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది సంక్షేమమే ముఖ్యం.

**ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ పోలీసు సిబ్బంది వారి కుటుంబాలకు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు.....**

**కాకి దుస్తుల్లో మానవత్వం... రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారిన జిల్లా పోలీసులు.... ఉచిత మెగా వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎం.జావళి ఆల్ఫోన్స్**

**నంద్యాల జిల్లా పోలీస్ వారి కుటుంబాల సంక్షేమం కొరకు ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలన్న నంద్యాల జిల్లా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**







**నంద్యాల నవంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):**

ఎస్పీ ఆదేశాలమేరకు నంద్యాల పట్టణంలోని ఆర్ . కే ఫంక్షన్ హాల్ నందు ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాక అక్టోబర్ 21వ తేదీ నుండి 31 వ తారీకు వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా విధి నిర్వహణలో అమరులైన పోలీసులను స్మరించుకుంటూ నంద్యాల రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి, జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం ఏఎస్పీ జావళి, జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, ఏఆర్ డి.ఎస్.పి శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, ఇన్స్పెక్టర్లు జీవన గంగనాథ్ బాబు, ఈశ్వరయ్య, కృష్ణయ్య స్వయంగా రక్తదానం చేసి శిబిరానికి వచ్చిన వారికి ఆదర్శంగా నిలవడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా 32 మంది పోలీసు అధికారులు వారి సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడంతో పాటు నంద్యాల ఇంజనీరింగ్ కళాశాల ,గవర్నమెంట్ కాలేజ్ ,రామకృష్ణ కాలేజ్ ల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని స్వచ్ఛందంగా 148 మంది రక్తదానం చేయడం జరిగింది. నంద్యాల శాంతిరాం హాస్పిటల్ వారి సౌజన్యంతో సుమారు 147 నంద్యాల పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు ఆర్తో ,జనరల్ మెడిసిన్ ,గైనకాలజిస్ట్, గుండెకు సంబంధించి నిష్ణాతులైన డాక్టర్ల సమక్షంలో బాడీ, షుగర్, 2డి ఈసిహెచ్ఓ, ఈ.సి.జి మొదలగు పరీక్షలను ఉచితంగా చేయడంతో పాటు ఏదైనా ఆరోగ్య సమస్యఉంటే తగిన సూచనలు చేయడంతో పాటు ప్రాథమిక దశలోనే సరైన చికిత్స చేసుకోవాలని పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబుతో పాటు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్లు కంబగిరి రాముడు, ఈశ్వరయ్య, జీవన్ గంగనాథ్ బాబు, కృష్ణయ్య రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్ సురేష్ బాబు, రెడ్ క్రాస్ సొసైటీ వారి నుండి దస్తగిరి బాబు, కవిత వారి సిబ్బంది, పోలీసు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేస్తాం

**మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి -రివర్స్ స్ట్రాటజీ ద్వారా కుందూ నది నీటి మళ్లింపు %-% తొలిసారి - జిల్లా కలెక్టర్ జి రాజకుమారి**

**నంద్యాల బ్యూరో, నవంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):**మొంథా తుఫాన్ ప్రభావం వల్ల పంట నష్టపోయిన ప్రతి రైతుకు, బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డిలు అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మొంథా తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన పంట పొలాలు, నష్ట ప్రభావిత ప్రాంతాలపై జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, నందికొట్కూరు శాసనసభ్యులు గిత్తా జయసూర్యలతో కలిసి సంయుక్తంగా అధికారులతో సమీక్షించి అనంతరం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్. ఎం. డీ. ఫరూక్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానంగా పంట నష్టం చోటుచేసుకుందని, నిష్పక్షపాతంగా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టం అంచనాలను ఖచ్చితంగా లెక్కించి నివేదికలు సమర్పించాలని ఆదేశించామని పేర్కొన్నారు. రైతులందరికీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో న్యాయం చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. వాగులు, వంకలు మరియు కుందూ నది పొంగి ప్రవహించిన నేపథ్యంలో 'రివర్స్ స్ట్రాటజీ' ద్వారా నీటిని మళ్లించడం వల్ల నంద్యాల పట్టణాన్ని పెద్ద ప్రమాదం నుండి కాపాడగలిగామని తెలిపారు. తుఫాన్ ప్రభావం కారణంగా మున్సిపాలిటీకి కూడా గణనీయమైన నష్టం సంభవించినట్లు పేర్కొన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని, ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నిత్యం పర్యవేక్షిస్తూ జిల్లా యంత్రాంగానికి సమయానుకూల ఆదేశాలు ఇచ్చినట్లు వివరించారు. ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో వ్యవహరించడంతో ప్రజలను సురక్షితంగా కాపాడగలిగామని అన్నారు. తుఫాన్ సమయంలో వాగుల్లో పొంగిపొర్లుతున్న నీరు రోడ్లపై ప్రవహించడంతో కొంత కాలం పాటు రాకపోకలను నిలిపివేయాల్సి వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో జరిగిన మొత్తం పరిస్థితిని ముఖ్యమంత్రికి సమగ్రంగా నివేదిస్తామని తెలిపారు. తుఫాన్ సమయంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మరియు అధికార యంత్రాంగం రాత్రింబవళ్లు శ్రమించి పరిస్థితిని సమర్థవంతంగా నియంత్రించారని మంత్రి ఫరూక్ ప్రశంసించారు. ప్రజల భద్రత, పంట రక్షణ, మౌలిక వసతుల పునరుద్ధరణ దిశగా అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పంట నష్టపోయిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం ప్రతి ఒక్కరిని ఆదుకుంటుందన్నారు. తుఫాను ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంతాలను ముందుగానే అంచనా వేసి అధికారులు అప్రమత్తం చేసినట్లు చెప్పారు. వరద నీరు రివర్స్ దిశగా మళ్లించే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్న నీటిపారుదల శాఖ అధికారుల పనితీరు ప్రశంసనీయమని పేర్కొన్నారు. తుఫాను సమయంలో జిల్లా యంత్రాంగం వ్యవహరించిన తీరు ఒక కేస్ స్టడీగా నిలిచిందని, దీనిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. నేడు మనమంతా ప్రశాంతంగా కూర్చున్నామంటే కారణం క్షేత్రస్థాయిలో అధికారులు సమష్టిగా పనిచేసి తుఫాను పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొన్నందునేనని అన్నారు. ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా పంట నష్టం అంచనా వేయాలని, అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలని ఆదేశించారు. కేవలం కార్యాలయాల్లో కూర్చుని అంచనాలు వేయొద్దని స్పష్టం చేశారు. 48 గంటల పాటు పంట నీట మునిగితేనే నష్టపరిహారం అందజేస్తామన్న అధికారుల నిర్ణయాన్ని మరోసారి పునఃసమీక్షించి, రైతులు నష్టపోకుండా చూడాలని సూచించారు. ప్రజా రవాణాకు ఇబ్బంది లేకుండా రహదారుల మరమ్మత్తు పనులు తక్షణం చేపట్టాలని, ఆర్ %ఔ% బీ శాఖ అధికారులు నష్టం అంచనా వేస్తే అవసరమైతే ప్రత్యేక నిధులు కేటాయించి రోడ్లను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఒక బాధ్యత గల ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారి పనితీరు అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అర్ధరాత్రి 2 గంటలకైనా సచివాలయంలో ఉండి ప్రతి జిల్లా యంత్రాంగాన్ని పర్యవేక్షించిన ఆయనకు అభినందనలు తెలిపారు. అలాగే



పవన్ కళ్యాణ్, లోకేష్ సైతం తుఫాను ప్రభావిత ప్రాంతాల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించారని చెప్పారు. రాష్ట్రంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా కాపాడుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. సమయం పడుతుందేమో కానీ ప్రతి బాధితునికి న్యాయం చేస్తామని ధైర్యంగా చెప్పారు. క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా బాధితులకు నష్టపరిహారం అందజేస్తామని తెలిపారు. అధికారులు తొందరపాటుగా కాకుండా క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఇంత పెద్ద విపత్తు సమయంలో ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాల్సిన సందర్భంలో విమర్శలు చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ప్రతిపక్షంలో ఉన్నా, అధికార పక్షంలో ఉన్నా ప్రజల కష్టసుఖాల్లో వెన్నంటి ఉండే నాయకుడు చంద్రబాబు నాయుడు అని తెలిపారు. గతంలో ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు నెల్లూరు జిల్లాలో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు భరోసా ఇచ్చిన నాయకుడు నాయుడే అని గుర్తు చేశారు. నేడు ముఖ్యమంత్రి హోదాలో కూడా తన అనుభవంతో ప్రభుత్వ యంత్రాంగాన్ని సమన్వయంతో ముందుండి నడిపించిన ఆయన ప్రతిభ వలనే రాష్ట్రం ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా బయటపడగలిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం మరియు అధికారులు సమన్వయంతో పని చేయడం వల్లే ఈ విపత్తు సాఫీగా ఎదుర్కొనగలిగామని చెప్పారు. గతంలో బనగానపల్లెలో కుందూ నది ప్రవాహం వల్ల తీవ్ర పంట నష్టం వాటిల్లేదని, అయితే ఇప్పుడు జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయడంతో పంట నష్టం తీవ్రత తగ్గిందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ం మొంథా తుఫాను ప్రభావం ప్రధానంగా సముద్ర తీర ప్రాంతాలకు మాత్రమే ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ, నంద్యాల జిల్లాలో కూడా ఫ్లాష్ ఫ్లడ్స్ రూపంలో నవంబర్ 27, 28, 29 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎటువంటి విపత్తు సంభవించకుండా పూర్తి స్థాయిలో నిరోధక చర్యలు చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధుల కూడా అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తున్నారని తెలిపారు. జిల్లాలో మొత్తం 30 మండలాలు ఉండగా, అందులో 27 మండలాలు వరద ప్రభావానికి గురై, సుమారు 244 గ్రామాలు వర్షాల వల్ల నష్టపోయినట్లు వివరించారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు కోసం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, భోజనం, వసతి వంటి సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ముఖ్యంగా నంద్యాల, ఆత్మకూరు, నందికొట్కూరు మండలాలు ఎక్కువ వర్షాలకు గురై, సుమారు 17,055 మంది ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. జిల్లాలో పంట పొలాలకు సంబంధించి 65 వేల హెక్టార్లలో వరి, మొక్కజొన్న పంటలు సాగు చేసినట్లు తెలిపారు. అందులో 36,948 హెక్టార్ల పంటలు నష్టపోయాయి ం వీటిలో 17 వేల హెక్టార్లు వరి, 17 వేల హెక్టార్లు మొక్కజొన్న, మిగతా 2 వేల హెక్టార్లు ఇతర పంటలు అని వివరించారు. పంట తోటలకు సంబంధించి 744 హెక్టార్లు నష్టపోయాయని, ముఖ్యంగా మిరప, పసుపు, ఉల్లి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. జిల్లాలో సుమారు 27 వేల మట్టి మిద్దెలు ఉండగా, అధిక వర్షాల కారణంగా అక్కడ ఎవరూ ఉండకుండా రెవెన్యూ సిబ్బంది ద్వారా నోటీసులు ఇచ్చినట్లు చెప్పారు. సుమారు 7 వేల ఇళ్లు దెబ్బతిన్నాయని, అందులో 897 ఇళ్లు (నంద్యాల-554, ఆత్మకూరు-193, డోన్-150) తీవ్రంగా నష్టపోయాయని పేర్కొన్నారు. పూర్తిగా ధ్వంసమైన ఇళ్లకు రూ. 1.20 లక్షలు, పక్కా ఇళ్లకు రూ. 6 వేలు, కచ్చా ఇళ్లకు రూ. 4 వేల చొప్పున పరిహారం ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా 36 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మత్స్యశాఖకు సంబంధించి 25 పడవలు, 34 చేప వలలు దెబ్బతిన్నాయని తెలిపారు. ఆర్ అండ్ బీ శాఖకు చెందిన 27 రోడ్లు (సుమారు 110 కిమీ), పంచాయతీ రాజ్ శాఖకు చెందిన 6 రోడ్లు (సుమారు 32.85 కిమీ) నష్టపోయాయని తెలిపారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు 17 వరకు దెబ్బతిన్నాయని తెలిపారు. జిల్లాలో అధిక వర్షాల కారణంగా వ్యవసాయం, హార్టికల్చర్ వినహా మొత్తం నష్టం రూ. 1686.01 లక్షలుగా అంచనా వేయబడిందని వివరించారు.రివర్స్ స్ట్రాటజీ ద్వారా కుందూ నది నీటి మళ్లింపు %-% తొలిసారి – జిల్లా కలెక్టర్లలో అధిక వర్షాల కారణంగా వెలుగోడు రిజర్వాయర్లో నీటి నిల్వ సామర్థ్యం తక్కువగా ఉండడంతో, నీటిని కుందూ నదికి విడుదల చేసినట్లు తెలిపారు. అయితే, కుందూ నదిలో నీరు పెరిగితే నంద్యాల పట్టణానికి వరద ముప్పు ఉండే అవకాశం ఉన్నందున, రివర్స్ స్ట్రాటజీ ద్వారా కుందూ నదిలోని నీటిని గాలేరు%-%నగరి సుజల స్రవంతి ప్రాజెక్టుకు మళ్లించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ చర్యలో జిల్లా మైనర్ మరియు మేజర్ ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పని చేసినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## మరణించిన మాదుగుల.యేసన్న కుటుంబానికి సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు తరపున 5వేలు ఆర్థిక సాయం అందించిన గ్రామ నాయకులు.



**పాములపాడు నవంబర్ 1 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో తెలుగుదేశం కార్యకర్త మాడుగుల యేసన్న మృతి చెందిన విషయం తెలుసుకొని తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ, అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తరపున ఆయన కుటుంబానికి 5000/-రూపాయల ప్రకారం ఆర్థిక సాయం అందించారు. ఈ విషయం తెలుసుకొని సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్.టేకూరి.నాగేశ్వరావు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బోనపల్లె సత్యరాజు, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డీసీ)ఆల్ఫ్రెడ్,మాజీ ఎంపీటీసీ శివకుమార్, బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్, సుబ్బారావు, రత్నాకర్, ప్రసన్న, జీవన్న, కిరణ్, ఆంథోనీ, రవి కుమార్, పటకారి సామెలు, శ్రీను, చిట్టి బాబు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి








మృతి చెందిన రంగవేణి(14)


**ఎమ్మిగనూరు, నవంబర్, 1,(రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరు మండలం కోటేకల్ వద్ద ఆటో-టెంపో ట్రావెల్ ఢీకొన్న దుర్ఘటనలో మృతుల సంఖ్య రెండుకు చేరింది. తీవ్రంగా గాయపడిన చాకలి సరస్వతి (28) కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న 14 మంది కూలీలకు స్వల్ప గాయాలు కాగా, నలుగురి పరిస్థితి ఇంకా విషమంగానే ఉందని స్థానికులు తెలిపారు.

## వైష్ణవి అకాడమీ ఆధ్వర్యంలో స్ఫూర్తి మెమోరియల్ టాలెంట్ టెస్ట్

**ఎమ్మిగనూరు టౌన్, నవంబరు 1 (రిపబ్లిక్ న్యూస్)**
వైష్ణవి అకాడమీ ఆధ్వర్యంలో స్ఫూర్తి మెమోరియల్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు వైష్ణవి అకాడమీ చైర్మన్ జి విష్ణు ప్రభు పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న ప్రైవేట్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామన్నారు. వైష్ణవి జూనియర్ కళాశాల లో జేఈఈ మెయిన్స్, నీట్ ఎంసెట్ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థిని విద్యార్థుల కోసం స్కాలర్షిప్ టెస్ట్ నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థినీ విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తు మార్గం చేసుకోగలరని తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట ఈనెల రెండవ తేదీ( ఆదివారం) ఉదయం 9:45 నిమిషాలకు జూనియర్ కళాశాల కొండవీటి ప్రాంతం నందు నిర్వహించబడడానికి తెలిపారు. ఇతర వివరాలకు 9908967858, 9885152082 , 8499077981 నెంబర్లను సంప్రదించగలరు.




## వైసీపీ ఇన్చార్జిగా ఎర్రకోట రాజీవ్ రెడ్డి



**ఎమ్మిగనూరు, నవంబర్, 1,(రిపబ్లిక్ న్యూస్):**
వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కర్నూలు జిల్లాలో నూతన నియామకాలు చేపట్టారు. మాజీ ఎంపీ బుట్టా రేణుకను కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్తగా, కడిమెట్ల ఎర్రకోట రాజీవ్ రెడ్డిని ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జిగా నియమించారు. ఈ మేరకు వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. కాగా రాజీవ్ రెడ్డి ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మనవడు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మేమూరు నియోజకవర్గం సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో ఉన్నారు.

## నిరుద్యోగ భృతి 3000/- ఇవ్వాలి : డివైఎఫ్ఐ

**ఎమ్మిగనూరు, నవంబర్, 1,(రిపబ్లిక్ న్యూస్):**
కుటిమి ప్రభుత్వం అంధకారంలోకి 18 నెలలు కావస్తుంది. నిరుద్యోగ సమస్యలు పరిష్కారం చేయలేదు అన్నారు. డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవం ఎన్టీఆర్ కాలనీలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా డివైఎఫ్ఐ మాజీ నాయకులు ఎల్లేష్ జెండాను ఎగురువేశారు. డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు సురేష్ నాయకులు రాముడు వారు మాట్లాడుతు కుటిమి ప్రభుత్వం అంధకారంలోకి వచ్చి 18 నెలలు కావస్తుంది. జిల్లాలో పరిశ్రమలు గానీ జాబ్ కలదు కానీ నిరుద్యోగ భృతి 3000/- ఇవ్వలేదన్నారు. 2025 టెట్లో 1000 రూపాయలు ఫీజు పెట్టడం సిగ్గు అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ విలియతాండం వాడుతుందన్నారు డబ్బులు వసూలు చేసే ప్రయత్నం చేస్తుంది ప్రభుత్వం అన్నారు వెంటనే టెట్టు ఫీజు తగ్గించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సురేష్ రాకేష్ మోహన్ చందు ఈరన్న రమేష్ నరసింహులు.




# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

### ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఘన నివాళి - జిల్లా పోలీసు అధికారులు







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 1)**
తెలుగు జాతి ఔన్నత్యాన్ని కాపాడిన త్యాగమూర్తి అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని కర్నూలు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) జి. హుస్సేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ లు అన్నారు.
శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా మాట్లాడుతూ,"తెలుగు మాట్లాడే ప్రజలందరికీ ఒక రాష్ట్రంగా ఏర్పాటవ్వాలన్న ఉద్దేశ్యంతో శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం వల్లే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వెలిశింది. భాష ఆధారంగా ఏర్పడిన మొట్టమొదటి రాష్ట్రం మన ఆంధ్రరాష్ట్రం" అన్నారు. 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పటికీ, పొట్టి శ్రీరాములు త్యాగంతో 1956 నవంబర్ 1న భాషా ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భవించిందని ఆయన గుర్తుచేశారు.
"త్యాగధనుల స్ఫూర్తితో అధికారులు ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలి. అలాంటి నాయకులను ఆదర్శంగా తీసుకుని మంచి సమాజ నిర్మాణానికి కృషి చేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, సీఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సాయుధ దళాల ఫ్లాగ్ డే నిధికి విరాళాలు అందించండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి -రూ. 3 లక్షల విరాళాన్ని అందజేసిన మహిళా సంఘాల సభ్యులు

**కర్నూలు ప్రతినిధి)రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 1)**
దేశ రక్షణ కోసం ఎన్నో త్యాగాలు చేస్తున్న సాయుధ దళాల కుటుంబాల సంక్షేమం కోసం ఫ్లాగ్ డే నిధికి విరివిగా విరాళాలు అందించాలి అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులు మరియు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
జిల్లాలోని మహిళా సంఘాలు సాయుధ దళాల ఫ్లాగ్ డే ఫండ్కు రూ. 3 లక్షల విరాళం అందజేశాయి. ఈ విరాళానికి సంబంధించిన మెగా చెక్ను శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మహిళా సంఘాల తరపున జిల్లా సమాఖ్య సభ్యులు కలెక్టర్కి అందించారు.
కలెక్టర్ మాట్లాడుతూ
"జిల్లా వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలకు చెందిన సుమారు 30 వేల సభ్యుల నుండి ప్రతి సభ్యురాలు రూ.10 చొప్పున సేకరించి మొత్తం రూ.3 లక్షల విరాళం అందజేయడం సమాజంపై మహిళా సంఘాల బాధ్యతాత్మక దృక్పథానికి నిదర్శనం. ప్రతి ఒక్కరూ వీరిని స్ఫూర్తిగా తీసుకోవాలి," అని పేర్కొన్నారు.
అలాగే ఆమె అన్నారు ః
"సైనిక కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలు నాకు తెలుసు. ఒక సైనిక కుటుంబ సభ్యురాలిగా ఆ బాధ అనుభవించిన వ్యక్తిగా, దేశం కోసం సైనికులు చేస్తున్న త్యాగాలకు కృతజ్ఞతగా అధికారులు, ప్రజలంతా ఫ్లాగ్ డే ఫండ్కు సహకరించాలని కోరుతున్నాను," అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.పి. రమణారెడ్డి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి రత్న రూత్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె. సీతా బాయి, కార్యదర్శి బి.ఏ. భాగ్యలక్ష్మి, ట్రెజరర్ జి. అరుణ తదితరులు పాల్గొన్నారు.







# దేవుడిచ్చిన మంచి అవకాశం ప్రజల సేవలో మానవీయ దృక్పథం అవసరం

### అఖిల భారత సర్వీసుల అధికారులతో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సమావేశం





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 1)**
అఖిల భారత సర్వీసుల అధికారులుగా దేవుడిచ్చిన మంచి అవకాశం లభించిందని, సాధ్యమైనంతవరకు ప్రజలకు మంచి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సూచించారు.తెలంగాణ రాష్ట్రానికి చెందిన మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న 15 మంది %×%ఐపీఎస్, ఐఎఫ్ఎస్సి, ఐ సి ఏ ఎస్, ఐఎస్ఎస్ అధికారులు జిల్లాలో పర్యటిస్తున్నారు. వీరు కల్లూరు మండలం పెద్దటేకూరు, ఓర్వకల్లు మండలం హుసేనాపురం, కర్నూలు రూరల్ మండలం గార్గేయపురం మరియు కర్నూలు మున్సిపాలిటీ పరిధిలోని కార్యకలాపాలను పరిశీలించనున్నారు. ఈ బృందం నవంబర్ 1 నుండి 8 వరకు జిల్లాలో పర్యటిస్తుంది.శనివారం వీరు కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లా ప్రాముఖ్యత, పర్యాటక ప్రాంతాలు మరియు ఇతర అభివృద్ధి అంశాలపై సమగ్ర వివరాలు తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "పరిపాలనలో మానవీయ కోణాన్ని స్పృశిస్తూ ప్రజలకు సేవలందించాలి. సానుకూల దృక్పథంతో పనిచేస్తూ, మనం ఉన్న ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలి," అని సూచించారు. సమావేశంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, జడ్పీ సీఈవో నాసర రెడ్డి, అలాగే 15 మంది అఖిల భారత సర్వీసుల అధికారులు పాల్గొన్నారు.

# ఇంటి తలుపు తట్టి పింఛన్ ఇస్తున్న ప్రభుత్వమిది

**పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**నాశనకోటలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ**

**డ్వామా, ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం**

**ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.. వాటిని సంరక్షించాలన్న ఎమ్మెల్యే**



**అనంతపురం రాప్తాడు, నవంబర్ 01, (రిపబ్లిక్ న్యూస్):**
ప్రతి నెల 1వ తేదిన తలుపు తట్టి ఇంటి వద్దకే పింఛన్ ఇస్తున్న ప్రభుత్వమిది అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ కేంద్రంలో ఆమె శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లను పంపిణీ చేశారు. ఇంటింటికీ వెళ్తూ పింఛన్లు అందజేస్తూ.. వారితో కాసేపు ముచ్చటించారు. ప్రతి నెల ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందజేస్తున్నారా.. ఎవరైనా పింఛన్లకు డబ్బు తీసుకుంటున్నారా వంటి అంశాల గురించి ఆరా తీశారు. తమతో ఎక్కడా డబ్బులు తీసుకోవడం లేదని.. ఇంటి వద్దకే వచ్చి పింఛన్ అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పింఛన్లు అందుకుంటున్న వృద్ధులు, దివ్యాంగుల్లో ఎక్కడ చూసినా సంతోషం కనిపిస్తోందన్నారు. తమ పెద్ద కొడుకులా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెల ఆదుకుంటున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తాము అధికారంలోకి రాగానే వెయ్యి రూపాయలు పెంచి ఇస్తున్నామన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**1500మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత**

నసనకోట గ్రామంలో పింఛన్ల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే సునీత మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని దుర్గమ్మ దేవస్థానం సమీపంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, జిల్లా నీటి యజమాన్య సంస్థ (డ్వామా) ఆధ్వర్యంలో 15ఎకరాలలో 15వందల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. వేప, చింత, ఉసిరి మొక్కలను ఎమ్మెల్యే సునీత స్వయంగా నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్, డ్వామా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ప్రస్తుతం నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత గ్రామస్థులు తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. మనం నాటే మొక్కలు రేపు పర్యావరణాన్ని కాపాడటంతో పాటు ఆదాయాన్ని కూడా తెస్తాయన్నారు. డ్వామా, ఎన్ఆర్ఈజీఎస్ అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.2023/87888



# గిరిజన యోధుల త్యాగాలు చిరస్మరణీయం

**- మహనీయుల ఆశయాలతో ముందుకు సాగాలని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పిలుపు**




**నందిగామ నవంబర్ 1(రిపబ్లిక్ న్యూస్)**
గిరిజన స్వాభిమాన ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రారంభిం చారు. గిరిజన యోధులు బిర్సా ముండా, అల్లూరి సీతారామ రాజు, గాం గంటం దొర తదితరు ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన యోధుల త్యాగాలు చిరస్మరణీయమని, మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందడుగు వేయా లని పిలుపునిచ్చారు. గిరిజను ల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్య, నైపుణ్యాభివృద్ధి ద్వారా సుస్థిర కెరీర్ సాధించాలని, స్వయం సహాయక సంఘాల మహిళలు జీవనోపాధి రుణాల ను సమర్థవంతంగా వినియోగిం చి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు. మూలాలను మరవ కుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సొంతం చేసుకోవా లని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి ముదిగొండ ఫణి ధూర్జటి, బాల భవన్ ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ జోసెఫ్ తంబి, డా. బి.జ్యోతిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లగిరి గ్రామంలో సామాజిక సేవా స్ఫూర్తి

**పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాద్ చిన్ని, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు**

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మండలం పల్లగిరి గ్రామంలో శనివారం జరిగిన సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహం గా జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఎమ్మెల్యే సౌమ్య అధికారులు, కూటమి నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడి ప్రభుత్వ పథకాలపై వారి అభిప్రాయాలను తెలుసు కున్నారు. ఎంపీ కేశినేని శివనాద్ చిన్ని ప్రజల సేవలో ఎల్లప్పుడూ ఉంటామని పేర్కొనగా, ఎమ్మెల్యే సౌమ్య ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు నాయ కత్వంలో ప్రతి బలహీన వర్గానికి ప్రభుత్వం అండగా ఉందని అన్నారు. గ్రామ ప్రజలు నాయ కులను తమ మధ్య చూసి ఆనందం వ్యక్తం చేస్తూ, పెన్షన్ పంపిణీ పట్ల చూపిన శ్రద్ధకు



కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, చైర్మన్లు, కూటమి నేతలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల నివాళి



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు కు ఘన నివాళులు అర్పించారు. నవంబర్ 1న నందిగామ మండలం మాగల్లు గ్రామంలో కొమ్మినేని రవిశంకర్ నివాసంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్, నందిగామ నియోజక వర్గ ఇన్చార్జి మొండితోక జగన్మోహనరావు, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ం "తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు త్యాగమే మూలం. ఆయన ఆత్మబలిదానంతోనే భాషాపరమైన రాష్ట్రాల ఏర్పాటుకు మార్గం సుగమ మైంది. దేశంలో భాషా ఆధారం గా ఏర్పడిన తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కావడం ఆయన త్యాగానికి నిలువెత్తు నిదర్శనం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, పెద్దలు మరియు ప్రజాప్రతినిధు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగవంశం కళ్యాణ మండప నిర్మాణానికి ప్రభుత్వ నిధులు మంజూరు చేస్తాం - బొండా ఉమ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 57వ డివిజన్‌లోని %చీ=% నగర్‌లో నిర్మాణంలో ఉన్న నాగవంశం కళ్యాణ మండప పనులను శనివారం ఉదయం ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సెంట్రల్ నియోజకవర్గ అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయని, ఇప్పటి వరకు ?350 కోట్లకు పైగా నిధు లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. బీసీ, ఎస్సీ, మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, బీసీ భవన్ నిర్మాణంతోపాటు నాగవంశం కళ్యాణ మండప పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారు. అవసరమైతే అదనపు నిధులు కూడా మంజూరు చేయించేం దుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాగవంశ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లగిరి గ్రామంలో పంట పొలాలను పరిశీలించిన ఎంపీ శివనాగ్ చిన్ని ఎమ్మెల్యే సౌమ్య



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, మహానటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని, అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. శనివారం నాడు పల్లగిరి గ్రామం సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో నేతలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధు లు మాట్లాడుతూ %-% "నందమూరి తారక రామారావు ఆంధ్రుల గర్వకారణం. ఆయన ప్రజా నాయకత్వం, సామాజిక న్యాయపట్ల నిబద్ధతే తెలుగు దేశం పార్టీకి ప్రేరణ" అని పేర్కొన్నారు. "ఎన్టీఆర్ కలలు గన్న ఆత్మగౌరవ రాష్ట్ర నిర్మాణం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది. ఆయన ఇచ్చిన ఆత్మగౌరవ భావన ప్రతి తెలుగు మనిషిలో చిరస్థాయిగా నిలుస్తుంది" అని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, వివిధ హోదాల చైర్మన్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్, డైరెక్టర్లు, కూటమి నేతలు, గ్రామ ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూలదండలు, జయజయధ్వానాలతో కార్యక్రమ స్థలం ఉత్సాహంగా మారింది.

## నందిగామ, జగ్గయ్యపేట వరద ప్రభావిత ప్రాంతాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు సందర్శించారు





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)**ఎన్టీఆర్ జిల్లా నందిగామ మరియు జగ్గయ్యపేట నియోజకవర్గాల వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్, నందిగామ నియోజకవర్గ ఇంచార్జ్ మొండితోక జగన్మో హనరావు, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు కలిసి రైతుల పంటపొలాలను పరిశీలించి, వారిని పరామర్శించారు. వారు పర్యటన అనంతరం మీడియాతో మాట్లాడి, పరిస్థితిని సమీక్షించి, భవిష్యత్తు లో రైతుల సమస్యలకు సమర్థ వంతమైన పరిష్కారాలు తీసుకునే అంశంపై వ్యాఖ్యానించారు.

# వికసిత్ భారత్ - స్వర్ణాంధ్ర సాకారానికి ఆకాంక్షిత బ్లాకులు దోహదం చేస్తాయి

**-అన్ని బ్లాకులను ఏబీపీల తరహాలో అభివృద్ధి చేయాలి**

**-ఆకాంక్షిత బ్లాకుల ఆరోగ్య సూచికలలో పురోగతి కనిపించాలి - ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)**
వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనలో ఆకాంక్షిత బ్లాకులు (%గాంజూఆతీఖ్ఆశీఖ్రీ దీశ్రీశీఎం -ూదీూం%) కీలక పాత్ర పోషిస్తాయని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. విజయవాడ కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరం లో జిల్లా ఆకాంక్షిత బ్లాకులైన ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు మండలాల అభివృద్ధిపురోగతిపై జిల్లా అధికారులు పాల్గొన్న సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ %ఆకాంక్షిత బ్లాకుల ఆరోగ్య సూచికలలో స్పష్టమైన పురోగతి సాధించాలన్నారు. చిన్నారులలో వయసుకు తగిన ఎత్తు, ఎత్తుకు తగిన బరువు విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సమస్యలున్న పిల్లలకు పోషకాహారం మరియు కౌన్సెలింగ్ అందించడంలో అంగన్వాడీ సిబ్బంది చురుకుగా వ్యవహరించాలని ఆదేశించారు.
తీవ్ర మరియు మిత పోషకాహార లోపాలు మూడు నెలల్లో తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.




విద్యా రంగంలో, విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచడంలో సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. వ్యవసాయ రంగంలో, రైతుల భూముల మట్టి నమూనాలు సేకరించి వాటి ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం ఉండాలని చెప్పారు. స్మార్ట్ వ్యవసాయం ప్రయోగాత్మకంగా చేపట్టాలని సూచించారు. "వన్ ఫ్యామిలీ %-% వన్ ఎంటర్ప్రెన్యూర్"విధానాన్ని ఆకాంక్షిత బ్లాకులలో అమలు చేసి, మహిళా ఉత్సాహవంతు లను ( రంగంలో



ప్రోత్సహించా లని సూచించారు. ఈ రెండు ఆకాంక్షిత బ్లాకులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి, మిగిలిన బ్లాకులను కూడా మోడల్‌లో అభివృద్ధి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశం లో ముఖ్య ప్రణాళికాధికారి వై. శ్రీలత, డి.ఆర్.డి.ఏ. పీ.డి. ఏ.ఎన్.వి. నాంచారరావు, డి.ఎం.హెచ్.ఓ.డా.ఎం. సుహాసిని, డి.ఇ.ఓ.యు.వి. సుబ్బారావు, డి.ఏ.ఓ. డి.ఎం.ఎఫ్.విజయ్ కుమారి, ఇబ్రహీంపట్నం మరియు పెనుగంచిప్రోలు మండల అధికారులు, ఏ.బి.ఎఫ్‌లు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం -నందిగామ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఘన నివాళి



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)**
నవంబర్ 1వ తేదీ, ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భం గా, నందిగామలోని స్థానిక వాసవి బజార్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం జరిగింది. సంఘం నేత పారేపల్లి సాయిబాబు నేతృత్వంలో, అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు చెప్పబడ్డాయి. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ, పెనుగొండను "వాసవి పెనుగొండ"గా నామకరణం చేసుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, బి.సి.సంక్షేమ శాఖ మంత్రి సవిత, కూటమి ప్రభుత్వం ప్రతినిధులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సత్య కుమార్, నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్యుల అభీష్టం మేరకు ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళటానికి రాష్ట్రఆర్యవైశ్య వెల్ఫేర్ %డ% డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పారేపల్లి సాయిబాబు, పబ్బతి జనార్దన రావు, సముద్రాల ఈశ్వరయ్య, పులిపాటి వెంకటేశ్వరరావు, అడ్డగిరి కృష్ణమూర్తి, కుంచం విజయ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు ఉచిత పెన్షన్ పంపిణీ



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 1(రిపబ్లిక్ న్యూస్)**
నందిగామలోని పేద ఆర్యవైశ్య 10 కుటుంబాలకు నవంబర్ నెలకుగాను పెన్షన్ పంపిణీ జరిగింది. ప్రతి కుటుంబానికి నెలకు ?500 చొప్పున పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమాన్ని పారేపల్లి సాయిబాబు, ఆర్యవైశ్య సంఘం, నందిగామ ఆధ్వర్యంలో నిర్వహించారు. పంపిణీ కార్యక్రమం శనివారం ఉదయం 10:00 గంటలకు జరిగింది. స్పాన్సర్లు :నందిగామ వాసవీ వృథ్యాప్య పెన్షన్స్ఆర్యవైశ్య బాలభక్త సమాజంశ్రీ శ్రీనివాసా ఆర్యవైశ్య కళ్యాణ మండపం (చైర్మన్)గాంధీ సెంటర్ గణపతి ఉత్సవ కమిటీ (అధ్యక్షులు కుంచం లక్ష్మీనారాయణ %డ% ధర్మపత్ని విజయలక్ష్మి)పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కుంచం విజయలక్ష్మి చేతుల మీదుగా కేటాయించబడింది. పాల్గొన్నవారు :పబ్బతి జనార్దనరావు, ఆర్యవైశ్య సంఘం నాయకుడు,సముద్రాల ఈశ్వరయ్య,పులిపాటి వెంకటేశ్వరరావు, వాసవీ క్లబ్ సిల్వర్ స్టార్ %ఖజ+ఖీ% అధ్యక్షుడు, అడ్డగిరి కృష్ణమూర్తి,ఇతర సంఘ నాయకులు. ఈ కార్యక్రమం ద్వారా నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం లక్ష్యంగా జరుగుతుంది.

## కొత్తపేటలోగుండ నాంపల్లికి ముఖ్యమంత్రి సహాయానిధి నుండి 12,000 ఆర్థిక సహాయం



**రాయికల్ పట్టణం, నవంబర్ 01, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన గుండె నాంపల్లి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సీఎంఆర్ఎఫ్ నిధుల కింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందింది మాజీ మంత్రి జీవన్ రెడ్డి చోరువతో దరఖాస్తు మంజూరు కాగా చెక్కును గ్రామ కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కాటిపల్లి రాజశేఖర్ కాశిరెడ్డి నాగరాజ్ దానవేని రాము తదితరులు పాల్గొన్నారు

## రాఘవాపురంలో తుఫాను కారణంగా మొక్కజొన్న పంటలకు నష్టం - ప్రజాప్రతినిధులు పరిశీలన



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)**నందిగామ మండలంలోని రాఘవాపురం గ్రామంలో ఇటీవల తుఫాను కారణంగా పాక్షికంగా ధ్వంసమైన మొక్కజొన్న పొలాలను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరిశీలించారు. రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న నాయకులు, పంట నష్టాన్ని అంచనా వేసి త్వరిత పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారు.

# సుంకులమ్మ అక్కదేవతల 15 వార్షికోత్సవం

## శ్రీపురం గ్రామం యందు పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తాదులు

**గుత్తి నవంబరు 01 (రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుత్తి మండలం శ్రీపురం గ్రామపంచాయతీలో వెలసిన సుంకులమ్మ గుడి అమ్మవారు రాములమ్మ అమ్మవారు సమక్షంలో ప్రతి సంవత్సరం సంతానం కానీ మహిళలకు దాదాపుగా 250 మంది దాకా సాంప్రదాయబద్ధంగా ఒడిబియ్యము పోయడం జరుగుతుంది ఈ ఒడి బియ్యం కార్యక్రమం ప్రతి సంవత్సరం కార్తీకమాసం రెండో వారంలో జరుగుతుంది ఈ అమ్మవారి ఒడి బియ్యం కార్యక్రమానికి అయ్యే ఖర్చు సుంకులమ్మ అక్కదేవతల గుడి సౌజన్యంలోనే వచ్చిన భక్తాదులకి సంతానం లేని వారికి ఒక చీర జాకెట్టు ఒడి బియ్యం మన ఇంట్లో మన అక్క చెల్లెమ్మలకు ఎలా ఒడిబియ్యం పోస్తామో అదేవిధంగా ఇక్కడ అమ్మవారి సన్నిధిలో సంతానం లేని వారికి ఒడి బియ్యం పోయడం జరుగుతుంది . ఈ కార్యక్రమానికి ఒడిబియ్యం పోసుకోవడానికి అనంతపురం జిల్లాలోని నలుమూలల నుంచి





అదేవిధంగా కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున మహిళలు వారి బంధువులు కలిసి రావడం జరుగుతుంది ఇక్కడ ఒడి బియ్యం పోసుకున్న వారికి సంతానం కలిగిన మహిళలు చాలామంది ఉన్నారు దాదాపుగా 150 నుంచి 180 మంది మహిళలకు సంతానం కలిగినట్లు గ్రామ ప్రజలు చెబుతున్నారు ఇక్కడ వచ్చిన వారు కూడా చెబుతున్నారు గత సంవత్సరంలో 230 మంది మహిళలకు ఒడి బియ్యం పోయడం జరుగుతుంది ఈ సంవత్సరం కూడా 220 మందికి ఒడి బియ్యం పోయడం జరిగింది అనంతపురం మరియు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తాదులకు అన్నదానం కల్పించడం జరిగింది అన్నదాన అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని అదేవిధంగా గ్రామంలోనే ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు అయినారు ప్రతి సంవత్సరం ఆనవాతిగా ఒడి బియ్యం కార్యక్రమం జరుగుతుంది ఈ కార్యక్రమం పూర్తిగా రాములమ్మ అమ్మవారి సమక్షంలోనే జరుగుతుంది

# అవినీతి మచ్చలేని అనంత పై అసత్య ప్రచారాలా

**మీ దౌర్జన్యాలు ఆక్రమణలు నిజం కాదా**

**మీ స్క్రిప్ట్ రైటర్ ఇస్తున్నది నిజమో కాదో**

**వాస్తవాలు తెలుసుకుని మాట్లాడు**

**ఎమ్మెల్యే దగ్గుపాటి తీరుపై మేయర్ విమర్శలు**

**అనంతపురం కార్పొరేషన్, నవంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):**

అనంతపురం జిల్లాలోనే అవినీతి మచ్చలేని అనంత వెంకటరామిరెడ్డి పై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసత్య ప్రచారాలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ అర్బన్ ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి దగ్గుపాటి ప్రసాద్ అసత్య ప్రచారాలతోనే కాలం గడుపుతున్నారని విమర్శించారు. అనంతపురం నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కబ్జాలు,దౌర్జన్యాలు,అక్రమ



మద్యం అమ్మకాలు అధికమయ్యాయని వారి పార్టీ నేతలే కాకుండా ప్రధాన పత్రికలలో ప్రచురితమయ్యాయని ఇదే అంశాన్ని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విలేకరుల సమావేశంలో ప్రస్తావించారన్నారు.వీటిపై సమాధానం చెప్పలేక అనంత వెంకటరామిరెడ్డికి 450 ఎకరాలు ఉన్నాయంటూ డైవర్ట్ పాలిటిక్స్ ను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేస్తున్నారని విమర్శించారు.తమ కుటుంబానికి అనంత వెంకటరామిరెడ్డి కుటుంబాలకు 3 తరాల సన్నిహిత సంబంధాలు ఉన్న దృష్ట్యా అన్ని విషయాలు తనకు తెలుసునని అనంత వెంకటరామిరెడ్డి కుటుంబానికి వారి తండ్రి నుండి వచ్చిన 86 ఎకరాల భూమి తప్పా మిగిలినది ఏదైనా ఉంటే నీవే తీసుకోవచ్చని సవాల్ విసిరారు. అదే విదంగా మీ ప్రభుత్వమే అధికారంలో ఉందని చేతనైతే విచారణ జరిపించాలని సూచించారు. మీ స్క్రిప్ట్ రైటర్ ఇస్తున్నది నిజమో కాదో చూసుకోకుండా పదే పదే అసత్య ప్రచారాలు చేస్తుంటే మిమ్మల్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు.16 నెలల మీ పాలనలో నగరంలో మీరు చేస్తున్న కబ్జాలు ప్రజలు గమనిస్తున్నారని, చివరకు పటాకులు అమ్ముకునే వారి నుండి కూడా మామూళ్లు వసూలు చేశారన్న చర్చ నగరంలో నడుస్తోందని ఆయన పేర్కొన్నారు. మీరు అసత్య ప్రచారాలతో ఎదురు దాడి చేస్తే ఎవరూ బయపడరని మీ అవినీతి, దౌర్జన్యాలను ప్రశ్నిస్తునే ఉంటామని ఆయన స్పష్టం చేశారు.సమావేశంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్,ఇషాక్,వైసీపీ నాయకులు కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అధికార ప్రతినిధిగా యం.యం.డి.ఇమామ్ నియామకం

## అభినందనలు తెలిపిన పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాలు

**అనంతపురం కార్పొరేషన్, నవంబర్ 01,( రిపబ్లిక్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా రెడ్డి, జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఉదిత్ రాజ్ ఆదేశాలతో అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కేకేసి) రాష్ట్ర అధికార ప్రతినిధిగా యం.యం.డి.ఇమామ్ ను నియామకం చేస్తూ రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకటకృష్ణారెడ్డి శనివారం నియామక ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియామకమైన యం.యం.డి.ఇమామ్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి మరోసారి తన పై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ (కేకేసి) రాష్ట్ర అధికారి ప్రతినిధిగా తన నియామకానికి సహకరించిన ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్.షర్మిలా రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకటకృష్ణారెడ్డి, జిల్లా డిసిసి అధ్యక్షులు వై.మధుసూదన్ రెడ్డిలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అసంఘటిత



కార్మికులకు, ఉద్యోగులకు అండగా కాంగ్రెస్ (కేకేసి) విభాగం పనిచేస్తుందన్నారు. అన్ని వర్గాల కార్మికులకు, కర్షకులకు, శ్రామికులకు అండగా నిలిచిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా కార్మికులకు పనికి తగ్గ వేతనాన్ని ఇచ్చేలా ఉద్యమిస్తూ అసంఘటిత కార్మికులకు, ఉద్యోగులకు భరోసా నింపే దిశగా గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నూతన కమిటీలను ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం కృషి చేస్తానన్నారు. కేంద్రంలో ప్రధాన మంత్రిగా రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.యస్.షర్మిలా రెడ్డిను గెలిపించుకునే దిశగా శక్తి వంచన లేకుండా ఉద్యమిస్తానని తెలిపారు. తాను ఇంచార్జ్ గా ఉన్న శ్రీ సత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాలలోనీ అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు, ఫ్యాక్టరీలలో, షాపింగ్ మాల్స్ లలో, షాపులలో, కంపెనీలలో, ప్రవేట్ కార్యాలయాలలోనీ తదితర రంగాలలో పనిచేసే కార్మికులకు అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల (కేకేసి) విభాగంపై అవగాహన కల్పించి అన్నిచోట్ల నూతన కమిటీలను ఏర్పాటు చేసి యువతకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. బిజెపి ప్రభుత్వం సుప్రీం కోర్టు ఆదేశాలను తుంగలో తొక్కుతూ కార్మికుల కష్టానికి సమాన పనికి సమాన వేతనం చెల్లించకుండా కార్పొరేట్ శక్తుల తొత్తులుగా మారిన పరిస్థితిని, కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు నల్ల బిల్లులను రద్దు చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ ద్వారా రాష్ట్ర స్థాయిలో తనదైన శైలిలో తన గొంతును వినిపిస్తానన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం యువత శ్రమించాలి

## జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

**అనంతపురం రూరల్, నవంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):**

నేటి యువత పర్యావరణ పరిరక్షణ కోసం స్వచ్ఛందంగా శ్రమించి ప్రజలలో పర్యావరణ ప్రాముఖ్యత గురించి అవగాహన ను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ తెలిపారు. శనివారం ఉదయం అనంతపురం రూరల్ గ్రామ పరిధి కురుగుంట గ్రామం నందు ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల యూనిట్‌బి2, ఎస్.ఆర్. ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంను జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమాల వివరాలనుఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం విష్ణు ప్రియ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ సేవ పథకం ప్రత్యేక శిబిరం నందు విద్యార్థులు పాల్గొనడం హర్షనీయమని తెలిపారు. విద్యార్థి దశలో తాను కూడా ఎన్ ఎస్ ఎస్ నిర్వహించే ప్రత్యేక శిబిరం నందు పాల్గొన్నానన్నారు. అయితే మిమ్మల్ని చూడగానే నాకు పాత రోజులు గుర్తుకొచ్చాయని ఈ శిబిరాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలను గ్రామంలోని ప్రజలకు ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించడం ద్వారా పర్యావరణం పట్ల వారిని చైతన్యవంతులు చేసిన వారవుతామని తెలిపారు. అందులో భాగంగా ప్రత్యేక శిబిరం నందు ప్లాస్టిక్ నివారణ పై అవగాహన కల్పించడం చాలా మంచి విషయమని పర్యావరణ పరిరక్షించుకోవడంలో యువత కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే నష్టాలను ప్రజలకు తెలియజేసి ప్లాస్టిక్ బారి నుండి ప్రత్యామ్నాయ మార్గాలను ప్రజలకు వివరించాలని ఆయన తెలిపారు. ప్లాస్టిక్ బ్యాగులను వాడకుండా వాటికి



ప్రత్యామ్నాయంగా ఎ.స్సార్. ఎడ్యుకేషన్ సొసైటీ వారు ఉచితంగా అందజేసిన జనపనార సంచులను ప్రజలకు అందించడానికి కృషి చేస్తున్న సంస్థ వారికి అభినందనలు తెలుపుతూ చెట్లను నరకకుండా మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ,ఎంపీడీవో దివాకర్, పంచాయతీ సెక్రెటరీ సర్దార్ వలి ,ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, స్థానిక కాలనీ కూటమి నాయకులునారాయణస్వామి, కుమార్ , నాయకులు రంజిత్ కుమార్, ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.




# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం







**గుత్తి నవంబర్ 01 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం గుత్తి పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు అవ్వ తాతలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకట శివడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు గుత్తి పట్టణంలోని 12 21 22 వార్డులలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆసుపత్రి కమిటీ మెంబర్ చికెన్ సీనా యాదవ్ గుత్తి మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్ మాజీ కౌన్సిలర్ సుంకన్న జంగాల సుంకన్న నిజం ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# స్కూటీ, బైక్‌పై వాగు పరిశీలన

## ప్రజల సమస్యలపై చిత్తశుద్ధి తో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం కమ్మవారిపాలెం గ్రామంలో మంగలి వాగు పరిస్థితిని శనివారం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరిశీలించారు. వాహనాలు వెళ్లడానికి అనుకూలమైన మార్గం లేకపోవడంతో ఇద్దరూ స్కూటీ, బైక్‌లపై ప్రయాణించి వాగు పరిసరాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకొని, రహదారులు మరియు వంతెనలు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. వాగు ప్రాంత అభివృద్ధికి తక్షణ చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు.



# వత్సవాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)**వత్సవాయి మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు రూ.6 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్వయంగా అందజేశారు.లింగాల గ్రామానికి ముగ్గురు, డబ్బాగుపల్లి గ్రామానికి నలుగురు, రామచంద్రపురం గ్రామానికి నలుగురు, కంభంపాడు గ్రామానికి ఇద్దరు, అలాగే మాచినేనిపాలెం మరియు వేముల నర్వ గ్రామాలకు చెందిన ఇద్దరు లబ్ధిదారులు ఈ సాయాన్ని పొందారు. అనంతరం, కంభం పాడు గ్రామంలో నూతనంగా మంజూరైన పెన్షన్లను కూడా ఎమ్మెల్యే లబ్ధిదారుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, జిల్లా టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, లింగాల మాజీ సర్పంచ్ తొండపు జగన్మోహన రావు, డబ్బాగుపల్లి పిఎసిఎస్ చైర్మన్ పెంటేల శ్రీనివాసరావు, ఉయ్యూరు అప్పారావు, తాళ్లూరు ఎంపిటీసీ బొల్లా వెంకటేశ్వరరావు, బీసీ కెనాల్ చైర్మన్ వేముల సుభాష్, చావా శాంతిబాబు, ఏపూరి నాగశ్రీను, వేముల శివ, ములకలపల్లి నవీన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఒకే ఇంట్లో 6మందికి పింఛన్

## రూ. 36 వేలు అందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం అర్బన్,నవంబర్ 01, ( రిపబ్లిక్ న్యూస్):**

ప్రతి నెల ఒకటవ తేదిన జరిగే ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఒక ఆశ్చర్యకర సంఘటన కనిపించింది. అనంతపురం నగరంలోని 26వ డివిజన్ హమాలీ కాలనీలో ఒకే ఇంట్లో 6మంది దివ్యాంగులకు పింఛన్ వస్తోంది. హమాలీ కాలనీలో నివాసముంటున్న సయ్యద్ తో పాటు అతని ఇద్దరు కొడుకులు, ఇద్దరు కోడళ్లు, ఒక మనవుడు ఉన్నారు. వీరంతా మూగవారు కావడంతో అందరికీ ప్రభుత్వం రూ. 6 వేల చొప్పున పింఛన్ మంజూరు చేసింది. నేడు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పింఛన్ల పంపిణీలో భాగంగా హమాలి కాలనీలో పర్యటించారు. ఈ క్రమంలో ఒకే ఇంట్లో ఆరు మందికి పింఛన్ వస్తోందని చెప్పడంతో దగ్గుపాటి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వారికి పింఛన్ అందజేయగా.. చేతులెత్తి నమస్కారం చేశారు. వీరికి విధి చిన్న చూపు చూసినా.. ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం దేవునిలా ఆదుకుంటున్నారు. వీరికి ప్రభుత్వం తరుపున ఇల్లు మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు ఆనందాన్ని తమ హావభావాల ద్వారా వ్యక్త పరిచారు. దీంతో స్వయాన ఎమ్మెల్యే ... వారి ఇంటికి వచ్చి పింఛన్ లు పంపిణీ చేయడంతో వారు తమ హావ భావాల ద్వారా సంతోషాన్ని వ్యక్తపరిచారు.



# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

## పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు





**అనంతపురం ఉరవకొండ, నవంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):** ఉరవకొండ నియోజకవర్గం లోని అమిద్యాల గ్రామంలో మహర్షి వాల్మీకి విగ్రహావిష్కరణ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ముఖ్య అతితులుగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. గ్రామస్తులు వారికి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ రామాయణ మహాకావ్యాన్ని రాసిన మహాకవి, మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టినప్పటినుంచి ప్రతి గ్రామంలో జయంతి వేడుకలను జరుపుకుంటున్నారని, అందులో శనివారం మీ అందరి సమక్షంలో పాల్గొనడం నా అదృష్టంగా బావిస్తున్నానని జయంతి వేడుకలతో పాటు నూతన విగ్రహావిష్కరణ చేస్తుండటంతో గ్రామంలో పండుగ వాతావరణం కన్పిస్తోందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.కళ్యాణదుర్గం పట్టణంలో వాల్మీకి సర్కిల్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వాల్మీకి సోదరులను అందరిని కలిపి విగ్రహావిష్కరణ ఎప్పుడు అనేది నిర్ణయిస్తామన్నారు. జిల్లాలో ఎక్కడా ఎప్పుడు జరగని విధంగా భారీ స్థాయిలో వాల్మీకి విగ్రహావిష్కరణ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులకు వాల్మీకి సోదర, సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

- ఇనుప సామాగ్రి రోడ్డు పాలు
- ఇనుప సామాగ్రి తో లబ్ధి పొందిన వెల్డర్లు
- దాదాపు రూ.8 లక్షల సొమ్ము వృధా
- పట్టించుకోని పోలీసు యంత్రాంగం



# ట్రాఫిక్ పోలీస్ క్యాబిన్‌లు వృధా





**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 01, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురంలో ట్రాఫిక్ నియమ నిబంధనలకు అనుగుణంగా పోలీసులకు ట్రాఫి క్ క్యాబిన్లు పోలీసు యంత్రాంగం ద్వారా ఏర్పాటు చేశారు. అందులో భాగంగా పోలీసులకు విధులకు అనుగుణంగా వివిధ ప్రధాన కూడళ్లలో వీటిని ఏర్పాటు చేశారు. పోలీసులు క్యాబిన్ లలో ఉండి విధులను పాటించాల్సి ఉంది. అంతేకాక క్యాబిన్ల గుండా విధులు నిర్వహిస్తున్నప్పటికీ కూడా కొన్ని క్యాబిన్లు ఏళ్ల తరబడి వృధాగా పడి ఉన్నాయి. అనంతపురం నగరంలో సంవత్సరాల తరబడి ట్రాఫిక్ పోలీసులకు ఏర్పాటు చేసిన కొన్ని క్యాబిన్లు వృధాగా పడి ఉండడమే కాక అవి తుప్పు పడుతున్నాయి. వీటిని గమనించాల్సిన పోలీసులు చోద్యం చూస్తున్నారు.

ఒక్కో క్యాబిన్ ఖర్చు దాదాపుగా రూ.20 వేల నుంచి రూ.30 వేలకు పైబడి ఉంటుంది. నగరంలో మొత్తం క్యాబిన్లు దాదాపుగా 30కుపైగా ఉన్నాయి. వీటి ఖర్చు దాదాపుగా 8 లక్షల రూపాయలకు పైబడి ఉంటుందని అంచనా..... ఇంత అధిక మొత్తంలో డబ్బును వృధా చేశారు. నిర్లక్ష్యంతో వ్యవహరించిన పోలీసులు ఇంత డబ్బును వృధా చేయడం వెనుక.... కొన్ని లక్షల రూపాయలను వీటిలో మిగిలించుకొని కొంతమంది పోలీసులు లబ్ధి చేసుకున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ట్రాఫిక్ క్యాబిన్లను అడ్డం పెట్టుకుని లక్షల రూపాయలను కొంతమంది పోలీసు అధికారులు సొమ్ము చేసుకున్నట్లు వ్యక్తమవుతోంది. వీటితో భాగంగా క్యాబిన్లు ఏర్పాటు చేసే స్థలాలలో ఆ క్యాప్ బిన్ కు సరిపడే దిమ్మిలను ఏర్పాటు చేయాలి. ఇసుక, సిమెంటు తోపాటు కంకరతో ఏర్పాటుచేసి దిమ్మెల్లపై క్యాబిన్లను నిర్మాణం చేపడతారు. క్యాబిన్లు ఏర్పాటు చేసిన వాటితో ట్రాఫిక్ పోలీసులు తమ విధులను నిర్వహించడానికి వీలవుతుంది. పదుల సంఖ్యలలో ఏర్పాటుచేసిన కొన్ని క్యాబిన్లు నగరంలో వృధాగా ఉండడమే గాక తుప్పు పట్టి పోతున్నాయి. వీటిని పట్టించుకునే నాధుడే కరువయ్యారు. లక్షల రూపాయలను ఖర్చు చేసి క్యాబిన్లు నిర్మాణం చేపడితే వాటిని ఉపయోగించక పోవడం వల్ల అవి రోడ్డు పాలు అయ్యాయి. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. లక్షలు ఖర్చు చేసి కూడా క్యాబిన్ల వల్ల ఉపయోగం లేకుండా పోయింది. ఎక్కడ చూసినా ఆ క్యాబిన్లు వృధాగానే ఉన్నాయి.

### నిరుపయోగానికి ఖర్చు ఎలా చేస్తారు...

ట్రాఫిక్ విభాగంలో భాగంగా పోలీసులు విధులు నిర్వహించాల్సి ఉంది. అందుకోసం క్యాబిన్లను వివిధ ప్రధాన కూడళ్లతో పాటు ప్రధాన రహదారుల కూడళ్లలో వీటిని ప్రధానంగా ఏర్పాటు చేశారు. అయితే ట్రాఫిక్ పోలీసులు లేనందువల్ల అవి నిరుపయోగంలో ఉన్నాయి. నిరుపయోగంలో ఉన్న క్యాబిన్ల కోసం లక్షలు ఖర్చు చేయాల్సిన పని ఏముంది. వృధా కాబిండ్ల కోసం ఉపయోగించే డబ్బును ట్రాఫిక్ పోలీసుల కార్యాలయంలో కొంత మొత్తాన్ని ఫస్ట్ ఎయిడెడ్ కిట్ల కోసం వాడాల్సి ఉంది. వీటిని దృష్టిలో పెట్టుకొని పోలీసులు వ్యవహరించాల్సి ఉంది.

### మరిచారా.. మొత్తంలో కాజేసారా..

**ట్రాఫిక్ పోలీస్ యంత్రాంగం ట్రాఫిక్ క్యాబిన్లను ఏర్పాటు విషయంలో తొందరపాటు నిర్ణయం వల్ల క్యాబిన్ల నిర్మాణంలో డబ్బ వృధాగా ఖర్చు చేశారు. ప్రధానంగా నగరంలో క్యాబిన్లను ఏ ప్రాంతాలలో ఎన్ని ఏర్పాటు చేయాలని అవగాహన కూడా లేకుండా వాటిని ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం. తొందరపాటు నిర్ణయాలతో ట్రాఫిక్ పోలీసులు క్యాబిన్లను ఏర్పాటు చేయడం వల్ల అవి ఎవరికి ఉపయోగం. ఇది పోలీసులు గమనించాల్సి ఉంది. కనీస అవగాహన లేకపోవడంతో ఎవరికి వారు ఎలా పడితే అలా నిర్ణయాలు తీసుకుని లక్షల డబ్బులను రోడ్డుపాలు చేయడంతో.... నగరంలో ప్రధాన కూడళ్లలో మిగిలి మిగతా కూడళ్లలో వృధాగా ఉండడంతో అవి దేనికి పనికి రాకుండా పోయాయి. దీంతో క్యాబిన్ల కోసం మరిచి వృధాగా ఖర్చు చేశారా....లేదా మొత్తంలో కాజేశారా.. అన్నది ప్రశ్నార్థకంగానే మిగిలింది.**

### అధికంగా ఖర్చు చేసి ఆపై చేతులు దులుపుకుని...

అనంతపురంలో వివిధ కూడళ్లలో కొన్ని క్యాబిన్లు వృధాగా పడి ఉన్నాయి. ఇవి మొత్తం నిరుపయోగంలో ఉంటూ...దేనికి పనికి రాకుండా ఉన్నాయి. వీటి వల్ల అధిక మొత్తంలో వృధాగా ఖర్చు చేశారు. అవగాహన లేక పోవడంతో పోలీసులు వీటికి అధిక మొత్తంలో ఖర్చు చేసి చేతులు దులుపుకున్నారు. నగరంలో ప్రధానంగా ఎన్ని ప్రధాన కూడళ్ళు ఉన్నాయి. ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలనే కనీస పరిజ్ఞానం లేక ఇష్టం వచ్చినట్లు క్యాబిన్లను లక్షలు ఖర్చు చేసి తయారు చేయించారు. వాటిని నిరుపయోగంగా వదిలేశారు. ఇవి దేనికి పనికి రాకుండా పోయాయి.

### క్యాబిన్ల ఏర్పాటులో పోలీసులు డబ్బులు కాజేసారా...

వృధాగా ఉన్న క్యాబిన్లను చూస్తే అలాగే అనిపిస్తుంది. ఎక్కడబడితే అక్కడ క్యాబేజీ ఏర్పాటు చేయడం వల్ల డబ్బు వృధాగా ఖర్చు చేశారని అనుమానాలు ఉత్తమవుతాయి. అందులో భాగంగా నగరంలో పోలీసుల ఏర్పాటు చేసిన క్యాబిన్ల విషయంలో... అవగాహన లేకపోయిందా అని ముక్కున వేలేసుకోవాల్సిందే....ఎక్కడ దేనికి ఎలా ఎంత ఖర్చు చేయాలో తెలిసిన పోలీసులు. ఒక్క ట్రాఫిక్ క్యాబిన్ల విషయంలోనే ఎందుకు తప్పులో కాలేశారు. ఒక్క నగరంలోనే పోలీసుల తీరు ఇలా ఉంటే జిల్లా మొత్తం ఎలా ఉండాలి. నగరంలోనే పదుల సంఖ్యలో క్యాబిన్ల కోసం లక్షల ఖర్చు చేసిన పోలీసులు. జిల్లావ్యాప్తంగా మొత్తం ట్రాఫిక్ క్యాబిన్ ల కోసం ఎన్ని లక్షలు ఖర్చు చేశారనేది ప్రశ్నార్ధకంగానే మిగిలింది. అనంతపురంలో ఉన్న ట్రాఫిక్ డిఎస్పి వీటి పైన దృష్టి పెట్టి, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయాల్సిన క్యాబిన్లను ఏ కూడలిలో ఏర్పాటు చేయాలి. ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్న తర్వాతనే క్యాబన్లను ఏర్పాటు



చేయాలి అంతేతప్ప కూడళ్లకు ఉపయోగం లేని క్యాబిన్లను ఏర్పాటు చేయడం వల్ల పోలీసులకే కాక ప్రజలకు కూడా ఏ విధమైన ఉపయోగం లేదు. అందువల్ల ట్రాఫిక్ డిఎస్పి వీటి పైన దృష్టి పెట్టి వృధాగా ఉన్న క్యాబిన్లను తొలగించండి. ట్రాఫిక్ క్యాబిన్ల ఏర్పాటులో కొంతమంది పోలీసులు డబ్బులు కాజేసారనే విశ్వాసనీయ సమాచారం. అందులో భాగంగా క్యాబిన్ లో ఏర్పాటుకు పోలీసులు ఖర్చు చేసే వాటిలో అధిక మొత్తంలో కాల్ చేసారని అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. క్యాబిన్ ల ఏర్పాటులో ట్రాఫిక్ డిఎస్పి వీటిపై పూర్తి పరిశీలన చేసి అధిక మొత్తంలో డబ్బులు కాజేసిన పోలీసులపై ట్రాఫిక్ డిఎస్పి ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది వేసి చూడాల్సిందే..











# దౌర్జన్యంగా స్మశాన వాటిక భూమి ఆక్రమణ

## ఆక్రమణల దారుల నుంచి స్మశాన వాటికను కాపాడండి -సిరిపురం గ్రామస్తులు

**కాకినాడ క్రైమ్, నవంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంతాలూకా సర్వే నంబర్ 13/1 లో స్మశాన వాటిక భూమిని కొంతమంది వ్యక్తులు దౌర్జన్యంగా ఆ స్థలాన్ని కబ్జాచేశారు.

1978/80 సంవత్సరంలో సిరిపురంగ్రామం సర్వేనెంబర్ 313/1 లో ఇండ్లకు డి పటాలను ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో భాగంగా ఆ గ్రామానికి రుద్రభూమి లేకపోవడంతో సర్వేనెంబర్ 329 లో అప్పటి ఎమ్మార్వో 60 సెంట్లు భూమిని ఎన్ హెచ్ 16 రోడ్డుకు ఉన్నది. అప్పటినుండి సాగర రుద్రభూమి స్మశాన భూమిని వాడుకొనుచున్నాము. కానీ ఈమధ్యనే 2023 సంవత్సరం అక్టోబర్ నెలలో అదే గ్రామస్తుడు సదరు స్థలాన్ని ఆక్రమించుకొన్నాడు. తాహసిల్దార్ వారికి సదరు పోలీస్ స్టేషన్ లో పోలీసులకు విన్నవించుకొన్నాము. అనంతరం వీఆర్వో, పంచాయతీ సెక్రెటరీ, సర్పంచు సర్వే చేశారు. వారి సమక్షంలో హద్దులు ఏర్పరచుకొన్నాము. అయితే కొందరు వ్యక్తులు మళ్ళీ ఆ స్థలాన్ని కబ్జా చేసే




యోచనలో స్మశాన వాటిక హద్దురాళ్ళను విరగగొట్టి అదే స్థలంలో మొక్కలు నాటారు. స్మశాన వాటికలో మొక్కలు ఎలా నాటుతారని ప్రశ్నించగా మాపై దుర్భాషలాడుతూ ... ఈ స్థలం నాదని మికు దిక్కున చోట చెప్పుకోండని దౌర్జన్యం చేస్తున్నాడని వాపోయారు.సదరు విషయమై రెవెన్యూ అధికారులకు తెలియజేశాము. అయితే అధికారులు దౌర్జన్యపరులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో శనివారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి మాకు న్యాయం చేయాలని కోరమన్నారు. జై భీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బుంగ సతీష్ కుమార్ మాట్లాడుతూ స్మశాన వాటికను కబ్జా చేయడం దుర్మార్గమని కూటమి ప్రభుత్వంలో కబ్జాదారులు ఎక్కువైపోయారన్నారు. రెవెన్యూ అధికారులు ఎంక్వయిరీ చేసి పంచాయతీ తీర్మానంలో స్మశాన వాటిక కేటాయించాలని కోరారు. లేనిపక్షంలో జై భీమ్ రావ్



భారత్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయుడు థామస్ , మేక నాని , లంక జానకి రామయ్య, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





Adangal

సర్వే నెం : 313-1　పూర్తి విస్తీర్ణం : 1.69
సాగుకు పనికి రాని విస్తీర్ణం : 1.69
సాగుకు పనికి వచ్చు విస్తీర్ణం : 0.0
భూమి స్వభావం : ప్రభుత్వ భూమి
శిస్తు (రూ.) : 0.0　భూమి వివరణ : రోడ్డు
జల ధారము : వర్తించదు　ఆయకట్టు విస్తీర్ణం : 0.0
ఖాతా నెంబరు : 20001305
అనుభవదారుని విస్తీర్ణం (ఎకరాలు-సెంట్లు) : 1.69
పట్టాదారు పేరు (తండ్రి/భర్త పేరు) : రోడ్డు (రోడ్డు)
అనుభవదారుని పేరు (తండ్రి/భర్త పేరు) : రోడ్డు (రోడ్డు)
అనుభవ స్వభావం : వర్తించదు
రిమార్కులు :
1



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# అది ముమ్మాటికి ప్రభుత్వ ప్రాపర్టీ


**ఎవక్యూ ప్రాపర్టీ అన్యాక్రాంతం కాకుండా పోరాటం చేస్తాం**

**అధికారులు ప్రజాప్రతినిధులు కుమ్మక్కయ్యారు**

**అన్ని ఆధారాలతో కోర్టు కు వెళ్తాం**

**బిజెపి నాయకులు**

**వికారాబాద్ జిల్లా , నవంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)**
ఎవక్యూ ప్రాపర్టీని పేరుతో గత 40 సంవత్సరాల నుంచి ప్రభుత్వానికి టాక్స్ కట్టిన నిర్వాసితులను బెదిరించి, ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తుల పరం చేసేందుకు జరుగుతున్న ఎవక్యూ ప్రాపర్టీ అన్యాక్రాంతం కాకుండా అన్ని ఆధారాలతో కోర్టుకు వెళ్తామని తాండూరు పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం



చేశారు. మున్సిపల్ పరిధిలోని వినాయక్ చౌక్ లోనీ 27వ వార్డులో గల 482 గజాల 'ఎవక్యూ ప్రాపర్టీ' ని కొందరు అక్రమార్కులు కబ్జా చేస్తున్నారని ఈ పరిణామాలను అడ్డుకొని తీరుతామని బిజెపి నాయకులు శనివారం మీడియా ముందు ఆధారాలతో హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం, మాజీ జిల్లా కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, బంటారం భద్రేశ్వర్ , సందీప్ మాట్లాడుతూ ఎవక్యూ ప్రాపర్టీ అక్రమ ప్రయత్నాన్ని అడ్డుకుని, ప్రభుత్వ భూమిని కాపాడుతామని బీజేపీ నాయకులు ఘాటుగా హెచ్చరించారు. 482 గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ విలువైన ప్రభుత్వ స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలను మాయం చేశారని ఆరోపించారు. దీని వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని, అక్రమార్కులు అధికారుల "చేతులు తడిపి" ఈ దందాకు తెర లేపారని అన్నారు. ఈ అక్రమ వ్యవహారంలో పాలు పంచుకున్న వారందరినీ బయటికి తీస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వ స్థలాన్ని కాపాడేందుకు తాము కోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించారు. పూర్తి సమాచారంతో, న్యాయస్థానం ద్వారా ఈ ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు దక్కకుండా అడ్డుకుంటామని
ఈ 'ఎవక్యూ ప్రాపర్టీ'ని పరిరక్షించేందుకు తాము స్థానిక ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి కూడా సమాచారం అందించామని అని, ప్రైవేటు వ్యక్తికి కూడా ఈ ప్రభుత్వ భూమిని దక్కనివ్వకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.

# స్కాలర్షిప్ ఫీజు ఫీజురియంబర్స్ పై దర్నా

**ఫీజురియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి - బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్**






**వికారాబాద్ జిల్లా నవంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వం నిర్లక్ష్యంతో ప్రమాదంలో పడుతోందని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం తాండూర్ నియోజకవర్గ బీసీ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి వద్ద ఫీజు రీయింబర్స్‌మెంట్ ల పై విద్యార్థులతో కలిసి మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ...
1994 నుండి 2008 వరకు బహుజన పేద విద్యార్థులకు ఉన్నత విద్య పూర్తిగా ఉచితంగా అందించాలని ఆర్. కృష్ణయ్య చేసిన నిరంతర ఉద్యమ ఫలితంగానే, 2008లో అప్పటి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం, గత ప్రభుత్వం మరియు ఇప్పటి ప్రభుత్వం రెండూ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులలో ఆలస్యం చేయడం వల్ల లక్షలాది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థులకు చెందాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ %ఽ% స్కాలర్‌షిప్ బకాయిల విడుదలలో జరుగుతున్న ఆలస్యం కారణంగా కళాశాలలు ఒత్తిడి పెంచుతున్నాయనీ. ఫీజులు చెల్లించలేనందున వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ అన్నారు విద్యార్థుల భవిష్యత్తుతో ఎట్టి పరిస్థితుల్లోనూ చెలగాటం ఆపాలని,ప్రభుత్వం తక్షణమే బకాయిలను విడుదల చేయాలి డిమాండ్ చేశారు
ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు కార్యదర్శులు అనిత, మంజుల, నర్సమ్మ, విజయలక్ష్మి, వీరమని,యాలాల్ మండల అధ్యక్షుడు చెన్నారం లక్ష్మణ చారి, మీడియా ఇంచార్జ్ బసవరాజ్, బీసీ నాయకులు అబ్బనీ బసయ్య,బీసీ సంఘం యువ నాయకులు రమేష్, పరమేష్, యాసర్, మధుసూదన్, కార్తీక్, కిరణ్, వినయ్ విద్యార్థులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ కి

# నిర్మలసీతారామన్ కి ధర్మపురి అరవింద్ కి పాలాభిషేకం

**మెట్టుపల్లి, నవంబర్ 1, రిపబ్లిక్ న్యూస్:-**
ఈ రోజు మెట్పల్లి పాత బస్టాండ్ లో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది బిజెపి పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకమైన అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ (%ఖ×ణఖీ%) ద్వారా టైర్ -3 మున్సిపాలిటీలైన మన మెట్ పల్లి %ఽ% కోరుట్ల మున్సిపాలిటీలకు 37.40 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయడం జరిగింది గౌరవనీయ ప్రియతమ నాయకుడు ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ మార్గదర్శనంలో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సూచనతో గౌరవ ఎంపి ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో నిధులు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వానికి మెట్టుపల్లి కోరుట్ల మున్సిపాలిటీల ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు మేము గొప్పలు చెప్పుకుంటూ ఉండు మీరు చేసింది అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు మీరు చేసింది అభివృద్ధి శూన్యమని ప్రజలు ఎప్పుడో తెలుసుకున్నారు అభివృద్ధి కావాలంటే బిజెపితో సాధ్యమని ఇప్పటికైనా ప్రజలు తెలుసుకున్నారు.ఈ



నిధులు నీటి అవసరాలు శానిటేషన్ ఇతర కొత్త పనుల కోసం ఉపయోగించుటకు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాం తద్వారా మునిసిపాలిటీల అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ సహకారం మరువలేనిదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ధోనికెల నవీన్ కుడుకాల రఘు సుంకేటి విజయ్ బొడ్ల నగేష్ జంగుల అనిల్ గౌడ్ మద్రి నంద కిషోర్ లోలపు అనిల్ జెట్టి రూపేష్ తల్లోజీ భాస్కర్ రమేష్ యాదవ్ తోకల సత్యనారాయణ గోపిడి జలంధర్ కలిగిట శ్రీకాంత్ బీమానతి విజయ్ క్రాంతి కిరణ్ సుతారి భోమారెడ్డి కాదస్తూ శ్రీనివాస్ మొగిలిపాక రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# టూరిస్ట్ హబ్ గా నర్సాపూర్ అర్బన్ ఎకో పార్కు

**- దేవాదాయ ధర్మాదాయ పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ**

**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 1( రిపబ్లిక్ న్యూస్)**
నర్సాపూర్ నియోజకవర్గంలో ఎకో పార్క్, పార్కు కాటేజీలను శనివారం దేవాదాయ ధర్మాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు.
తెలంగాణలోని ఒక అరుదైన పార్కును ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఎకో పార్క్ వంటి ప్రాజెక్టులు కొత్త తరానికి స్ఫూర్తినందించే విధంగా ఉంటాయన్నారు. ఇది యువతీ యువకులకు ప్రకృతి ప్రేమను అలవరించడంలో దోహద పడుతుందని చెప్పారు.పార్కులో అరుదైన మొక్కలు, ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. పార్కులో ఏర్పాటు చేసిన వేదికలు, లగ్జరీ సదుపాయాలు, పిక్నిక్ స్పాట్స్, ఈవెంట్స్ నిర్వహించుకునే ఫెసిలిటీలు, పచ్చదనం లాంటివి అన్ని సందర్శకులను ఆకట్టుకుంటాయనీతెలిపారు. కుటుంబ సభ్యులతో సహా పర్యావరణాన్ని ఆస్వాదించాలనుకునే ప్రతిఒక్కరూ తప్పకుండా సందర్శించాల్సిన పార్కుగా ఇది



రూపుదిద్దుకుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.
ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ వందేమాతరం గీతం లోని సుజలం,సుపాలం, మలయజ సీతలాం పదాలలో లోని ఏదీ ఒకటి అమలవుతలేదని అన్నారు. ఎకో పార్కు చెరువు డంపింగ్ యార్డ్ కావద్దన్నారు.గ్రామాలు పిలుస్తున్నాయీ అనే నినాదం రావాలన్నారు.ప్రకృతిని ప్రేమించాలని, కాలుష్యం తగ్గించాలని,పార్కు నిర్వాహకులకు సూచించారు.
స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గానికి అడవి ఒక ఆస్తి, వరం అన్నారు. పార్క్ వల్ల నర్సాపూర్ కు మరింత గుర్తింపు వస్తుందన్నారు . సెలవుల్లో కుటుంబ సభ్యులతో గడపడానికి, ఆహ్లాదంగా ఉండడానికి ఈ పార్కు దోహదపడుతుందన్నారు. నర్సాపూర్ లో డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని ఆపి,నియోజక వర్గ అభివృద్ధి కి సహకరించని మంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ సెక్రెటరీ పర్యావరణం అడవులు సైన్స్ అండ్ టెక్నాలజీ హమ్మద్ నదీమ్ ,ప్రధాన అటవీ సంరక్షణ అధికారి,సువర్ణ, ముఖ్య అటవీ సంరక్షణ అధికారి ప్రియాంక వర్గీస్,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్,మృగవని గ్రూప్ ఆఫ్ రిసార్ట్స్ ఎండి ,విష్ణు చైతన్య రెడ్డి ,జిల్లా అటవీ అధికారి జోజీ, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ముందుకు సాగని ఇందిరమ్మ ఇండ్ల పథకం

**విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 1( రిపబ్లిక్ న్యూస్ )**



రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అబద్ధాలు చెప్పి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విపులమైందని సంగారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య అన్నారుఇ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలది ఇండ్ల మంజూరి పత్రాలను జారీ చేసి ఒక్కొక్క గ్రామానికి మొదటి విడతగా కేటాయించిన ఇండ్లను ఎక్కడ కుడా సక్రమంగా నిర్వహించడనికి చర్యలు తీసుకోవడం లేదు
చర్యలు తీసుకోవాల్సిన జిల్లా మండలాల అధికారులు నిమ్మకు నిరేత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మొదటి విడతలో ఇండ్లు మంజూరైనా అభ్యర్థులను నిర్మించుకోవడానికి సహకారం అందిస్తూ నిర్మించుకోవడానికి సుముకంగా లేని వారి మంజూరిని రద్దు చేసి ఇల్లు నిర్మించుకోవడానికి సుముకంగా ఉన్న వారికీ మంజూరి చేస్తే ప్రభుత్వం కలగన్న ఆశయం నెరవేరుతుందని అన్నారు ఎక్కడ కుడా పనులు సక్రమంగా జరగటం లేదు అయినా ఇప్పటి వరకు జిల్లా అధికారులతో ఒక్కసారి రివ్యూ నిర్వహించని దాయనియా పరిస్థితి లో నియోజకవర్గం ప్రజలు ఎవ్వరికీ చెప్పాలో దిక్కు తోచని పరిస్థితుల్లో కాలం వెళ్ళాదిస్తున్నారని అయన ఆవేదన వ్యక్తం చేశారు ఇందిరమ్మ ఇండ్లకు ప్రతి ఇంటికి ఇసుక ఫ్రీ గా ఇస్తామన్నా ప్రభుత్వం ఎక్కడ కుడా ఇది అమలుకవడం లేదన్నారు పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకొని నిర్మించుకునే ప్రతి కుటుంబానికి 20 లక్షలు ఇవ్వాలని అయన డిమాండ్ చేశారు అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే సాహించేది లేదని ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తాగిన గుణపాఠం చెబుతారని అయన హెచ్చరించారు

## ప్రజలకు అందుబాటు లో ఉండి సేవలు అందించాలి

**ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి**

**యాలాల తహసీల్దార్ కార్యాలయం ను సందర్శించిన ట్రైనీ కలెక్టర్**




**యాలాల అక్టోబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)** వికారాబాద్ జిల్లా ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి శనివారం యాలాల మండలం తహసీల్దార్ కార్యాలయం ను సందర్శించాడు. శిక్షణ లో భాగంగా అతను తహసీల్దార్ కార్యాలయం లో పలు రికార్డులను, ఫైల్స్ ను పరిశీలించాడు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ యాలాల తహసీల్దార్ వెంకట స్వామీ తో భూ భారతి కి సంబంధించిన పలు ఫైల్స్ గురించి అడిగి తెలుసుకున్నాడు. మ్యుటేషన్, సక్సెషన్ తదితర ఫైల్స్ పరిశీలించడం జరిగింది. ప్రతీ రోజు ఎన్ని ఫైల్స్ క్లియర్ చేస్తున్నారని ఏవిధంగా పని చేస్తారని మరియు కార్యాలయం లో సిబ్బంది వివరాలు, రోజు ఎంత మంది పని నిమిత్తం తహసీల్దార్ కార్యాలయం నకు వస్తారని మరియు ఇసుక ఎవరెవరికి ఇస్తున్నారని అడగగా తహసీల్దార్ వెంకట స్వామీ కేవలం ఇందిరమ్మ ఇళ్లకు మాత్రమే అదికూడా హౌసింగ్ ఏ. ఈ. ప్రొసీడింగ్స్ మరియు ఎంపీడీఓ పర్మిషన్ పర్మిషన్ లెటర్ ఉంటే ప్రతీ ట్రాక్టర్ కు రెండు ట్రిప్పులకు మాత్రమే అనుమతులు ఇస్తున్నామని తెలిపాడు. అనంతరం ఏయే పనుల నిమిత్తం ప్రజలు కార్యాలయం నకు వస్తారని తహసీల్దార్ ను అడిగి తెలుసుకున్నాడు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట స్వామీ, ఆర్. ఐ. వేణు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో అనుభవం లేని నాయకులకు

# అధికారం ఇవ్వకూడదు

**నవంబర్ 1 ( రిపబ్లిక్ న్యూస్ ) ఆందోల్ ప్రతినిధి**



ఆందోల్ నియోజకవర్గం కేంద్రమైన ఆందోల్ మండలం నేరేడు గుంట గ్రామంలో ఈ మధ్యకాలంలో స్థానికఎన్నికల నేపథ్యంలో గ్రామంలో ఇప్పటివరకు కనబడని వ్యక్తులు ఇప్పుడు ఏదో ఒక అభివృద్ధి చేస్తాము ఆపదగా ఉంటామని అడ్డగోలు హామీలు ఇస్తూ అమాయకులైనటువంటి ప్రజలను మోసపోరైతమైన మాయమాటలతో ప్రజలను మోసం చేసి అధికారం దక్కించుకోవాలని సంకల్పంతో చిన్న చిన్న సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆ సేవా కార్యక్రమాలు గ్రామంలో చేసే వాళ్ళు లేకనా లేకుంటే ప్రజల యొక్క సమస్యలు పూర్తిగా తెలిసిన వ్యక్తి అయి ఉండాలి కానీ ఏదో తు తూ మంత్రంగా స్థానిక ఎలక్షన్లో అధికారాన్ని చేపట్టాలని ఉద్దేశంతో మాయమాటలు చెప్పే వ్యక్తులను నమ్మకుండా ఎప్పటికీ ప్రజల మధ్యలో ఉండి గెలవగానే గ్రామాన్ని వదిలి పెట్టే నాయకుల కు అవకాశం ఇవ్వకుండా గ్రామస్తులు సంసిద్ధం కావాలని కోరుకుంటున్నారు

## అల్లీపూర్ లో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-డాక్టర్ బి.ప్రకాష్, జిల్లా పశు వైద్య శాఖ అధికారి.**




**రాయికల్ పట్టణం, నవంబర్ 01, ( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో జరిగిన ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని డాక్టర్ ప్రకాష్, జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి గారు ఆకస్మిక తనిఖీ చేశారు సీజనల్ వ్యాధుల పట్ల పాడి రైతులు మరియు గొర్రెల పెంపకందారులు అప్రమత్తంగా వుండాలని, తగు జాగ్రత్తలు తీసుకొని పాడి పశువులను కాపాడుకోవాలని




తెలిపారుదూడలలో పారుడు రోగం, రక్తపు విరేచనాలు కాల్ఫ్ న్యూమోనియా గొర్రెలలో ప్రధానంగా కాలిపుండు రోగం, న్యుమోనియా వ్యాధులు వస్తాయని తెలిపారు. పాడి గేదెలకు సమీకృత దాణా అందించి మంచి పాల దిగుబడి పొందవచ్చని రైతులకు సూచించారు. మూడు నెలలు పైబడిన అన్ని పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని రైతులకు తెలియజేశారు. అల్లీపూర్ గ్రామంలో సుమారు 220 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు అదనపు పశు వైద్య శస్త్ర చికిత్సకులు డాక్టర్ నరేష్ రెడ్డి తెలిపారుఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎలిగేటి రవీందర్, నాగేందర్ రెడ్డి, శివ కుమార్, కార్యాలయ సహాయకులు షేక్ అహ్మద్, పోచయ్య , రైతులు రాజేష్ , ప్రవీణ్, కొప్పెల గంగారం, గణేష్ , చెల్కల భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో

# వ్యాస భారత రత్నమాల పద్యపారాయణం



**రాయికల్ పట్టణం,నవంబర్ 01, ( రిపబ్లిక్ న్యూస్)** డిసెంబర్ 16న నిర్వహించేకంచి మహాస్వామి వారి ఆరాధనోత్సవాల సందర్భంగా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ పాఠశాలలకు చెందిన యాభై వేల మంది విద్యార్థులు108 పద్యాలు పఠనం చేయనున్నారు అందులో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మహాకవి బమ్మెర పోతన రచించిన మహాభాగవతం, నన్నయ్య తిక్కన ఎర్రనలు కవిత్రయం రచించిన వ్యాసభారతం లోని ఎంపిక చేసిన తెలుగు పద్యాలు చదువుతున్నారు .తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి సౌజన్యంతో ప్రచురితమైన తెలుగు వ్యాస భారతం రత్నమాల పుస్తకాలు కంచి పీఠాధిపతి వారు పాఠశాలకు పంపించగా, వాటిని రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు విద్యార్థులకు అందజేసి పద్యపఠన అభ్యాసం చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ ఉపాధ్యాయులు పి.రాజశేఖర్,ఎ.పద్మ, ఎ.రజిత, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలకు ఎన్ఎం ఎంఎస్ బుక్స్ పంపిణీ

### ప్రతి విద్యార్థులు స్కాలర్షిప్ లు పొందాలి

### అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి -టివివి రాష్ట్ర కార్యదర్శి కే.రవీందర్ గౌడ్







**వికారాబాద్ జిల్లా నవంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)** విద్యాభ్యాసం కోసం కేంద్ర ప్రభుత్వం అందించే స్కాలర్షిప్లను ప్రతి విద్యార్థి పొందాలని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ అన్నారు. శనివారం యూత్ ఫర్ సేవా సౌజన్యంతో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ సాధించేందుకు అవసరమయ్యే ఎన్ ఎం ఎస్ బుక్స్ లను ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీవీవి రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ..విద్యాభ్యాసం కోసం ఆర్థిక తోడ్పాటు అందించే స్కాలర్షిప్ లను ప్రతి విద్యార్థి పొందాలని అన్నారు. వీటికోసం యూత్ ఫర్ సేవా సంస్థ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా ఈ బుక్సను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక విద్యార్థి కష్టపడి చదివి పరీక్షలలో ఉత్తీర్ణులు అయి స్కాలర్షిప్ పొందాలని అన్నారు వీటికోసం ఉపాధ్యాయుల సహకారాలు తీసుకోవాలని తెలిపారు

# రాయికల్ మండలములో మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**రాయికల్ పట్టణం, నవంబర్ 01,( రిపబ్లిక్ న్యూస్)** స్థలము ఉన్నవారు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారికి దరఖాస్తు చేసుకోవాలని అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మండలంలో ధర్మాజిపేట గ్రామం లో పైలెట్ గ్రామం ఎంపిక చేయడం జరిగిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొట్టమొదటిగా ఇందిరమ్మ ఇల్లు మేకల సరస్వతి రాజిరెడ్డి గృహప్రవేశం ప్రారంభోత్సవా కార్యక్రమం జరిగిందిగృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాల్గొని లబ్ధిదారులు మేకల సరస్వతి రాజిరెడ్డిల కు శుభాకాంక్షలు తెలుపుతూ ఇంటి ఆడపడచు ఆడబిడ్డ కట్నంగా చీర బహుమతిగా అందజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంతో సహకారం అయిందని గ్రామములో 40 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని గరీబి హటావో భూసంస్కరణలు,బ్యాంకులను జాతీయంచెయ్యడం కాలువలు నిర్మి %శీ%చడం లాంటి కార్యక్రమాలను మాజీ భారత ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప నాయకురాలు ఇందిరాగాంధీ అని అన్నారు తన వ్యక్తిగత భద్రత సిబ్బంది పంజాబ్ టెర్రరిస్టులతో చేతులు కలిపి ఇందిరాగాంధీని హాతపర్చారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కె రవీందర్రావు సురేందర్ నాయక్ బోర్నాపెల్లి కోల శ్రీనివాస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఈనెల 3న జిల్లాలో విద్యుత్తు వినియోగదారుల దినోత్సవం

### మెదక్ జిల్లా విద్యుత్తు శాఖ ఎస్ఈ నారాయణ

**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1 ( రిపబ్లిక్ న్యూస్)** మెదక్ జిల్లాలో విద్యుత్తు వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు ఈనెల 3వ తేదీ సోమవారం రోజున విద్యుత్తు వినియోగదారుల దినోత్సవం (కన్సూమర్స్ డే) నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) నారాయణ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లాలో రైతులకు కానీ, గృహావసర విద్యుత్తు వినియోగదారులకు ధీర్ఘకాలికంగా విద్యుత్తు సమస్యలు ఏమైనా ఉన్నా, మీటర్లు, అధిక బిల్లులు, వచ్చినా, రైతులకు ట్రాన్స్ఫార్మర్లకు కానీ, విద్యుత్తు వైర్లకు సంబంధించి తదితర సమస్యలను నేరుగా జిల్లా వ్యాప్తంగా ఆయా సబ్ డివిజనల్ ఆఫీసు, మెదక్ మరియు తూప్రాన్ డివిజనల్ ఆఫీసు,మెదక్ జిల్లా సూపరింటెండెంట్ కార్యాలయాల్లో సోమవారం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు నిర్వహించే వినియోగదారుల దినోత్సవ ప్రత్యేక కార్యక్రమానికి వచ్చి తమ సమస్యలను తెలియజేస్తే వాటిని పరిష్కరించడం జరుగుతుందని ఎస్ఈ నారాయణ నాయక్ తెలిపారు. దీంతో పాటు విద్యుత్తు వినియోగదారులకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా మెదక్ జిల్లాలోని ఆయా సబ్ డివిజనల్, డివిజనల్, జిల్లా కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి వాటిని పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. మెదక్ జిల్లాకు సంబంధించి విద్యుత్తు వినియోగదారులు, రైతులు ఈనెల 3వ తేదీ సోమవారం నిర్వహించే వినియోగదారుల దినోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఈ నారాయణ నాయక్ కోరారు.

# రాయికల్ పట్టణము రాయికల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో షుగర్ వ్యాధి నిర్ధారణ శిబిరం





**రాయికల్ పట్టణం,నవంబర్ 01, ( రిపబ్లిక్ న్యూస్)** ముందస్తు షుగర్ వ్యాధి నిర్ధారణతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ అన్నారుజగిత్యాల జిల్లా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణం శివాజీ విగ్రహం వద్ద ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు

శిబిరంలో 250 మందికి ఉచితంగా షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా 57 మంది షుగర్ వ్యాధిని వైద్య సేవలు పొందాలని అవగాహన కల్పించారు. నవంబర్ మాసంలో ఉచిత డయాబెటిక్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి బెక్కెం తిరుపతి,డిసి బత్తిని భూమయ్య,మ్యాకల రమేష్,లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కొయ్యేడి మహిపాల్,వాసం ప్రసాద్,కాటిపెల్లి రాంరెడ్డి,కటకం కళ్యాణ్,బొమ్మ కంటి నవీన్,పారిపెల్లి శ్రీనివాస్,సాంబారు శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్లు మోసారాపు సంతోష్,ప్రణయ్,గ్రామీణ వైద్యులు వాసం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**రాయికల్ పట్టణం, నవంబర్ 01,( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ప్రధాని నరేంద్ర మోడీపై సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం బిజెపి శ్రేణులు రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాయకులు దేశ ప్రతిష్టను దెబ్బతీసే మాటలు అసహ్యం అని రేవంత్ రెడ్డి వెంటనే ప్రధాన మంత్రికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కురుమ మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు ఆకుల మహేష్, మండల ప్రధాన కార్యదర్శులు రవీందర్ రెడ్డి, కున్నారా భూమేష్, ఉపాధ్యక్షుడు వట్టిమల్ల శ్రీనివాస్, సంకోజి మహేష్ మరియు శ్రీకాంత్ రెడ్డి మరియు దిండిగల రాజేష్, సామల సతీష్, కంటే భూమేష్, రవి, కిరణ్, యువ మోర్చా సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# నవంబర్ 15 న స్పెషల్ లోక్ అదాలత్

### సీనియర్ సివిల్ జడ్జ్ డి నాగేశ్వరరావు





**మెట్టుపల్లి, నవంబర్ 1, రిపబ్లిక్ న్యూస్ :-** ఈ నెల 15 న నిర్వహిస్తున్న స్పెషల్ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు పిలుపునిచ్చారు. శనివారం ఆయన మెట్ పల్లి డివిజన్ పోలీసులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజీకి ఆస్కారం ఉన్న పలు క్రిమినల్ కేసుల్ని పోలీస్ స్టేషన్ల వారీగా గుర్తించి, వాటిని లోక్ అదాలత్ లో డిస్పో చేయడానికి ప్రతి స్టేషన్ హౌజ్ అధికారి కృషి చేయాలని కోరారు. ప్రతి లోక్ అదాలత్ లాగానే ఈసారీ కూడా మెట్ పల్లి కోర్టు పరిధిలో అత్యధిక కేసుల పరిష్కారం కోసం పోలిసులు, న్యాయవాదులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో లో కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి కె. పావని, మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి యన్. అరుణ్ కుమార్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, డియస్పి రాములు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సీఐ వి. అనిల్ కుమార్, ఎస్సైలు పి. కిరణ్ కుమార్, యం. చిరంజీవి, ఎ. అనిల్, నవీన్, రాజు, శ్రీధర్, న్యాయవాదులు ఒజ్జెల శ్రీనివాస్, పడిగేలా శ్రీనివాస్, గజేల్లి రామ్ దాస్, మన్నె గంగాధర్, ద్యావని సత్యనారాయణ మరియు కోర్టు డ్యూటీ పోలిసులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి భూమి పూజ

### రాజకీయాన్ని వ్యాపారంగా మార్చి 450 ఎకరాల ఆస్తి సంపాదించావ్ : అనంతకు .. దగ్గుపాటి స్ట్రాంగ్ కౌంటర్

### నగరంలోని పలు కాలనీల్లో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే -70 ఏళ్ల వయసు వచ్చినా అబద్దాలు, కుట్రలు మానలేదంటూ ఆగ్రహం

### ఈ 16 నెలల్లో సెంట్ భూమి మా పేరు మీద చూపండి.. ఎమ్మెల్యే







**అనంతపురం , నవంబర్ 01, (రిపబ్లిక్ న్యూస్):** రాజకీయాన్నే వ్యాపారంగా చేసుకుని వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అనంతపురంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో 450 ఎకరాలు అక్రమంగా సంపాదించారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 39, 26, 8వ డివిజన్ల పరిధిలో ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్లు అందజేసి.. వారి స్పందన తెలుసుకున్నారు. హమాలీ కాలనీలో ఒకే ఇంట్లో 6మందికి 36వేల రూపాయల పింఛన్ రావడం పట్ల ఎమ్మెల్యే ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇంట్లో సయ్యద్ అతని ఇద్దరు కుమారులు, ఇద్దరు కోడళ్లు, మనవడు మూగవారు కావడంతో 6 మందికి ఒక్కొక్కరికి 6000 చొప్పున 36వేలు ప్రతినెల పింఛన్ అందుతోందని వారు చెప్పారు. విధి చిన్నచూపు చుసినా.. ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దమనసుతో తమకు పింఛన్ అందిస్తున్నారని వారు ఎమ్మెల్యేకి నమస్కరించి తమ సంతోషాన్ని తమ హావభావాల ద్వారా వ్యక్తం చేశారు. 39వ డివిజన్ వడ్డే కాలనీ, 26వ డివిజన్ హమాలీ కాలనీలలో రూ.70 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచి ఇంటి వద్దకే అందిస్తున్న ఘనత ఒక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. పింఛన్ల పంపిణీ రోజున ఒక్కో జిల్లాకు వెళ్లి వారి అభిప్రాయాలను ముఖ్యమంత్రి తెలుసు కుంటున్నారన్నారు. మరోవైపు వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి చేసిన వ్యాఖ్యల మీద తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పేరు మీద కానీ నా బంధువుల పేరు మీద కానీ.. ఈ 16నెలల్లో ఒక్క సెంటు భూమి కొన్నేమేమో చూపించాలని సవాల్ విసిరారు. వాస్తవంగా మీరు 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న మీకు వ్యాపారాలు లేవు, రియల్ ఎస్టేట్ లేదు కేవలం రాజకీయమే వ్యాపారంగా చేసుకున్నారన్నారు. అనంతపురంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో 450 ఎకరాల భూమి ఉందంటే.. మీరు ఏ స్థాయిలో అక్రమంగా సంపాదించారో అర్థమవుతోందన్నారు.

### మీ భూములు ఎక్కడవని

20/1, 22/1, 50/2, 51/2, 26, 49/2, 35/2, 23/2%ఎ%, 49/1 సర్వే నెంబర్లలోని డీసీ భూములు మీకు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు. మీ సోదరులు సుబ్బారెడ్డి, చంద్రారెడ్డిలు, సోదరుడి భార్య మాలతి పేరు మీద, నీ పేరు మీద ఉన్న భూములు ఎక్కడవని నిలదీశారు. మీ 9నెంబర్లు, చీకటి రాజకీయాలు తెలిసే ప్రజలు మిమ్మల్ని ఇంట్లో కూర్చోపెట్టారన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి.. రాష్ట్రాన్ని జగన్ రెడ్డి నాశనం చేసి పోయారన్నారు. వ్యవసాయం గురించి మాట్లాడే నైతిక హక్కు అనంత వెంకటరామిరెడ్డికి, వైసీపీ నాయకులకు లేదన్నారు. ఎన్నికల ముందు హంద్రీనీవా ద్వారా 6300 క్యూసెక్కులకు కాలువ సామర్థ్యాన్ని పెంచుతామని ప్రజలు చెప్పారన్నారు. కానీ ఒక్క మీటర్ కాలువ కూడా తవ్వలేదన్నారు. తాము 100 రోజుల్లోనే రూ. 800 కోట్ల రూపాయలతో పనులు చేపట్టి.. 3850 క్యసెక్కులకు కాలువ సామర్థ్యాన్ని పెంచామన్నారు. పైగా 2200 క్యూసెక్కులకు మించి నీరు రావడంలేదని అబద్ధాలు చెప్పడం సరైంది కాదన్నారు. ఒక్కసారి అయినా కాలువ మీద పర్యటిస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఇటీవల సమావేశంలో 4వేల క్యూసెక్కులకు తగ్గకుండా నీరు రావాలని చెప్పారన్నారు. 70 ఏళ్ల వయసులో 40 ఏళ్ల అనుభవం ఉండి కూడా ఇలాంటి అబద్ధాలు ఎలా చెబుతారని ప్రశ్నించారు. కనీసం ఒక్క రైతుకైనా మీ ప్రభుత్వంలో డ్రిప్ ఇచ్చారా అని నిలదీశారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే లక్ష ఎకరాలకు పైగా డ్రిప్ అందించిందన్నారు. అనంతపురం జిల్లాని దేశంలోనే హార్టికల్చర్ లో నెంబర్ వన్ గా నిలిపిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఎక్కడైనా దేశంలో పండ్లు కొనుగోలు చేయాలంటే అనంతపురంవి నాణ్యతగా ఉంటాయని చెప్పే స్థాయికి తీసుకెళ్లారన్నారు. రైతులను ఆదుకోలేదని పచ్చి అబద్ధాలు చెప్పడం సరైంది కాదన్నారు. చిత్తూరు జిల్లాలో మామిడి రైతులకు 8 రూపాయలు అదనంగా చెల్లించారని.. ఉల్లిపాయలకు గిట్టుబాటు ధర లేకపోతే కర్నూలు జిల్లాలో వారికి గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. మీ హయాంలో ఒక్క పరిశ్రమమైన తీసుకొచ్చారా అని నిలదీశారు.

### రూ. 87 వేల కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటు

పరిశ్రమలు తీసుకు రాకపోగా ఒక ఎంపీ కియా పరిశ్రమను బెదిరించి.. అక్కడ అనుబంధ పరిశ్రమలు రాకుండా చేశారన్నారు. ఇప్పుడు అదే స్థానంలో పెద్ద ఎత్తున ఆటోమొబైల్స్ కంపెనీలు వస్తున్నాయన్నారు. హుందాయ్ కంపెనీ కూడా ఇక్కడ తన ప్లాంట్ ను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందన్నారు. సోలార్ విండ్ పరిశ్రమలు కూడా పెద్ద ఎత్తున తీసుకొస్తున్నారన్నారు. ఏడాదిన్నర కాలంలోనే రూ. 12 లక్షల కోట్లతో పెట్టుబడులు వచ్చాయన్నారు. గూగుల్ డేటా సెంటర్ విశాఖలో రూ.87 వేల కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటు చేయబో తోందన్నారు. ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తోందన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో ఇండస్ట్రియల్ సమ్మిట్ ఏర్పాటు చేస్తున్నారని.. ఇందుకోసం పరిశ్రామికవేత్తలను ఆహ్వానించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా, దుబాయ్, లండన్ లో పర్యటిస్తున్నారన్నారు. 75 ఏళ్ల వయసులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రం కోసం దేశ విదేశాల్లో పరుగులు తీస్తుంటే.. 70 ఏళ్ల వయసు వచ్చిన మీరు ఇంట్లో కూర్చొని అబద్ధాలు చెబుతూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శలు చేశారు. ఏరోజైనా మీరు ఇంటి నుంచి బయటకు వచ్చి చూస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు.

### సంతకాలు చేయని ఎస్సీలపై దాడులు చేశారు

అనంతపురం తాగునీటి సమస్య కానీ లేదా అనంతపురం చెరువు వైపు కానీ ఏ రోజైన కన్నెత్తి చూశారా అని నిలదీశారు. ఒక్క డివిజన్ లో పర్యటిస్తే మీకు వాస్తవాలు తెలుస్తాయన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. 17 మెడికల్ కళాశాలలు తెచ్చామని.. అన్నీ బేస్మెంట్ లెవల్ లోనే వదిలేసి వెళ్లిపోయిన చరిత్ర మీదన్నారు. ఆసుపత్రులను త్వరితగతిన పూర్తి చేసి.. ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతోనే పిపిపి మోడల్లో వీటిని చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఇందులో ప్రైవేట్ అన్న అంశమే లేదన్నారు. పైగా దీనిపై కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల్లో గందరగోళాన్ని భయాందోళనలు సృష్టిస్తున్నారన్నారు. సంతకాలు చేయని వారిని పై దాడులు కూడా చేస్తున్నారన్నారు. కొందరు ఎస్సీ లపై సంతకాలు చేయలేదని దాడులు చేశారని వారు ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారన్నారు. అక్రమ మద్యం, కల్తీ మద్యం గురించి మీరు మాట్లాడటం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. మీ హయాంలో నాసిరకం మద్యం వలన వేల మంది చనిపోయారని.. అనంతపురం నగరంలో ప్రస్తుతం బాధిత కుటుంబాల వారంతా మీపై కేసులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మరొకసారి ప్రభుత్వంపై కాని, మాపై కాని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మీ ఇంటిని ముట్టడించేందుకు కూడా వెనకాడమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు.






# సుస్థిర ప్రభుత్వంతోనే సుపరిపాలన,అభివృద్ధి

**కూటమి ప్రభుత్వానికి ప్రజా సంక్షేమమే పరమావధి**

**ఇప్పటి వరకు పింఛన్లకు రూ.50,764 కోట్లు వ్యయం**

**ఆధ్యాత్మిక కేంద్రంగా పుట్టపర్తి అభివృద్ధి**

**శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాలకు ప్రభుత్వం ఏర్పాట్లు**

**కదిరి నియోజకవర్గం, పెద్దన్నవారిపల్లె ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**కాశిబుగ్గ తొక్కిసలాట దుర్ఘటనపై ముఖ్యమంత్రి విచారం**

**సభలో 2 నిముషాల పాటు మౌనం పాటించి మృతులకు సంతాపం**




**శ్రీ సత్యసాయి కదిరి, నవంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):** ప్రజా సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని సుస్థిర ప్రభుత్వంతోనే సుపరిపాలన, అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. గత పాలకుల్లా ఇంట్లో కూర్చుని బటన్ నొక్కే అవకాశం ఉన్నా.. ప్రజా నాయకుడిగా ప్రజల్లో ఉండేందుకే ప్రతీ నెలా స్వయంగా వచ్చి పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రజల మధ్య ఉండే మనిషిగా పరదాలు కట్టుకుని పర్యటనలు చేయడం తమకు రాదని ఆయన స్పష్టం చేశారు. సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని పెద్దన్నవారిపల్లి లో ముఖ్యమంత్రి పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రజావేదిక సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 94 శాతం స్ట్రైక్ రేట్ తో ప్రజలు గెలిపించిన కూటమి ప్రభుత్వం వారి సంక్షేమానికే పెద్దపీట వేస్తూ సుపరిపాలన అందిస్తోందని అన్నారు. గత పాలకులు ఒక్క పెన్షన్ ఇవ్వడానికే 2.65 లక్షల మంది వాలంటీర్లను పెట్టుకున్నారని, వారి కంటే మెరుగ్గా ఇప్పుడు మూడు గంటల్లోనే పెన్షన్ అందజేస్తున్నామని అన్నారు. గతంలో హెలికాప్టర్ లో వెళ్తూ కింద చెట్లు నరికేసిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడా పరిస్థితి లేదని అన్నారు. అప్పటి పాలనకు, ఇప్పటికీ ప్రజలు తేడా గమనించాలని అన్నారు. అభివృద్ధి అజెండాతో పనిచేస్తున్న బీజేపీ ప్రభుత్వం గత 25 ఏళ్లుగా గుజరాత్ లో అధికారంలో ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గత పాలకులు ధ్వంసం చేశారని అన్నారు. ఇప్పుడు మళ్లీ చేసిన వాటినే మొదలు పెట్టాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. అభివృద్ధి చేసిన పనులు ధ్వంసం అయితే మళ్లీ వాటినే పునరుద్ధరించటం కష్టతరం అవుతుందని..ప్రజలంతా ఆలోచించి ప్రభుత్వానికి సహకరిస్తేనే శాశ్వతంగా మంచి జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

### పింఛన్లపై చేసిన వ్యయం దేశంలోనే అతిపెద్ద డీబీటీ

మనదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛను ఇవ్వడం లేదు. పింఛన్ల పంపిణీ బాధ్యతగా చేపట్టాం. వయోవృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, చేనేతలు, గీత కార్మికులు... ఇలా 28 వర్గాలకు పింఛన్ అందిస్తూ న్యాయం చేస్తున్నాం. ఇందుకోసం ఏడాదికి రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు పింఛన్లపై రూ.50,764 కోట్లు ఖర్చు చేశాం. ఇది దేశంలోనే ఒక రికార్డు. ఇందులో ఒక్క మహిళలకే 59 శాతం అంటే రూ.29,951 కోట్లు పింఛన్లు అందిస్తున్నాము. రాష్ట్రంలో రూ. 4.93 కోట్ల మంది జనాభా ఉంటే...అందులో 13 శాత మందికి పెన్షన్లు ఇస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వంలో వృద్ధాప్య పింఛనుదారు చనిపోతే అతని భార్యకు వితంతు పింఛను ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక వెంటనే మంజూరు చేస్తోంది. ఈ నెలలోనే కొత్తగా 8,151 మందికి వితంతు పింఛన్లు ఇస్తున్నాం. 2 నెలలుగా పింఛను తీసుకోని 1,55,398 మందికి రూ.127 కోట్లు, 3 నెలలుగా పెన్షన్ తీసుకోని 13,026 మందికి రూ.16 కోట్లు విడుదల చేశాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

### టెక్నాలజీతో తుఫానును నష్టాన్ని గణనీయంగా తగ్గించాం

"టెక్నాలజీ సాయంతో తుఫాను నష్టాన్ని గణనీయంగా తగ్గించాం. ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయగలిగాం. మొంథా తుపాను కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా రూ.5,244 కోట్ల ఆస్తి నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేశాం. ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో సేవలు అందించారు. ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసింది. చీఫ్ సెక్రటరీ నుంచి క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బంది వరకూ తుఫానుపై ప్రజలను అప్రమత్తం చేశారు. విపత్తుపై ముందుగానే ప్రజలను హెచ్చరించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. నేను, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి లోకేష్ లు ఆర్టీజీఎస్ ద్వారా క్షేత్రస్థాయికి ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇచ్చి అప్రమత్తం చేశాం. తుపాను వల్ల జరిగిన నష్టం తాలూకు ప్రాథమిక అంచనాలను కేంద్రానికి నివేదిక రూపంగా పంపించాం. "అని ముఖ్యమంత్రి తెలిపారు.

### కాశీబుగ్గ దుర్ఘటన అత్యంత బాధాకరం

"శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచి వేసింది. తొక్కిసలాట ఘటనలో 9 మంది మరణించడం బాధను కలిగించింది. మొంథా తుపాను వల్ల ప్రాణనష్టం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నాం. కానీ కొందరు ప్రైవేటు వ్యక్తుల నిర్లక్ష్యం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఆలయ నిర్వాహకుడు ముందుగానే సమాచారం ఇచ్చి ఉంటే పోలీసులు పటిష్ట చర్యలు తీసుకునేవారు. తొక్కిసలాటకు కారణమైన వారిని కస్టడీలోకి తీసుకొని విచారిస్తాం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం" అని సీఎం అన్నారు. ప్రజావేదిక సభ ఆరంభం అవుతూనే ఈ ఘటనపై రెండు నిముషాలు మౌనం పాటించాలని ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహా బహిరంగ సభకు హాజరైన ప్రజలంతా మృతులకు సంతాపంగా లేచి నిల్చుని మౌనం పాటించారు.

### ఫేక్ పార్టీతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

"అభివృద్ధి ,సంక్షేమంలో రాష్ట్రం ముందుకు వెళ్తుంటే ఫేక్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోంది. వారి జీవితమే ఫేక్. మనం పులివెందులకు కూడా నీరిస్తే వారు గొడ్డలి వేటుతో రక్తపాతం సృష్టించారు. నాడు సొంత బాబాయిని గొడ్డలితో చంపి సీఎంగా ఉన్న నాపై నేరం నెట్టేశారు. వివేకా కుమార్తె ఫిర్యాదు చేసిన తర్వాత అప్పుడు గొడ్డలి పోటని ప్లేటు ఫిరాయించారు. అలాంటి వాళ్లకు రాజకీయాలు చేసేందుకు అర్హత ఉందా.? అసలు వారికి రాజకీయ పార్టీగా ఉండే అర్హత ఉందా.? రాయలసీమ ఫ్యాక్షన్ ను, హైదరాబాద్ లో మత విద్వేషాలు, నక్సల్స్ సమస్యనూ అణచి వేశాను. అందుకే అలిపిరిలో నాపై క్లైమోర్ మైన్స్ పేల్చారు. ప్రజల ప్రయోజనాలకు నష్టం జరుగుతుందని అనుకుంటే ఎంతటి వారినైనా ఢీ కొంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. కర్నూలులో బస్సు ప్రమాదం జరిగినా నీచంగా శవ రాజకీయం చేశారు. బైక్ పై వెళ్లిన వ్యక్తి బెల్ట్ షాపులో కల్తీ మద్యం తాగడం వల్లనే ప్రమాదం జరిగిందని సాక్షి పేపర్, చానల్లో ప్రచారం చేశారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన వ్యక్తి ఒడిశాలో బస్సు రిజిస్ట్రేషన్ చేసి హైదరాబాద్ నుంచి బెంగుళూరు మధ్య నడుపుతున్నారు. ఏపీలో ప్రమాదం జరిగితే దానిపై కూడా ఫేక్ ప్రచారం చేస్తున్నారు. వాహనాల రిజిస్ట్రేషన్ల అంశంపై కేంద్రానికి త్వరలో ఓ లేఖ రాస్తాను. ఇలాంటి ఫేక్ వ్యక్తులు దుష్ప్రచారం చేస్తుంటే ప్రతీ రోజూ చెప్పుకోవాలా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. మరో ఘటనలో రెండు కులాల మధ్య వివాదంగా మార్చి విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. వివేకా హత్య ఘటనలో ఏమరుపాటుకు గురయ్యాం. కోడికత్తి డ్రామా, గులకరాయి డ్రామాలు ఆడారు. అమాయకులను మోసం చేస్తూ కులం, మతం, ప్రాంతం పేరుతో చిల్లర రాజకీయాలు చేస్తున్నారు"అని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఆలస్యమైనా న్యాయమే గెలుస్తుంది

"పదేళ్ల క్రితం జరిగిన చిత్తూరు మాజీ మేయర్ దంపతుల మర్డర్ కేసులో 5 గురికి ఉరిశిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. న్యాయం జరగడానికి ఆలస్యం అయినా.. తప్పు చేసిన వారికి శిక్ష పడుతుంది అన్న దానికి ఈ తీర్పు అతిపెద్ద ఉదాహరణ. రాష్ట్రంలో ఏ వ్యక్తి తప్పు చేసినా ప్రభుత్వ నిఘా నుంచి తప్పించుకోలేరు. ఆడబిడ్డలపై అత్యాచారాలకు పాల్పడితే వారికి అదే చివరి రోజు అవుతుంది. అడుగడుగునా సీసీ కెమెరాలు, ఆధారాలు ఉన్నాయి. ఇకపై ఏమాత్రం ఉపేక్షించేది లేదు. అన్నిటినీ బయట పెడతాం. అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నాం. ఎన్డీఏ ప్రభుత్వంపై నమ్మకంతోనే గూగుల్ సంస్థ విశాఖలో రూ.1.33 లక్షల కోట్లతో డేటా సెంటర్ పెడుతోంది. విశాఖలో జరగబోయే సదస్సుతో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయి. గతంలో టీడీపీ ప్రభుత్వంపై విశ్వాసంతోనే కియా పరిశ్రమ కూడా అనంతపురం జిల్లాకు వచ్చింది. రాయలసీమను ఎవరూ బాగు చేయలేరని అందరూ ఆశలు వదిలిపెట్టారు. కానీ సీమను రతనాల సీమగా మార్చి చూపించాం. రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ప్రవేశపెట్టాం. ఆనాడు అనంతపురం జిల్లాలో ఒక్క పచ్చని చెట్టు కనపడేది కాదు. ఇప్పుడు ప్రతి చెరువు కళకళలాడుతోంది. పులివెందులకు కూడా నీరు ఇవ్వలేకపోయిన వ్యక్తులు రాజకీయ లబ్ధికోసం విమర్శలు చేస్తున్నారు." అని ముఖ్యమంత్రి అన్నారు.

## ఆధ్యాత్మిక కేంద్రంగా పుట్టపర్తి

"పుట్టపర్తిని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. గతంలో సత్యసాయి బాబా అనంతపురం జిల్లాకు నీటి సరఫరా విషయంలో నా దగ్గర మాట తీసుకున్నారు. పుట్టపర్తి చుట్టుపక్కల గ్రామాల్లో నీటి సమస్య తీర్చేందుకు ప్రాజెక్టులు నేను కట్టిస్తాను...వాటి నిర్వహణ బాధ్యత తీసుకోవాలని సత్యసాయి బాబా నన్ను కోరారు. ఎల్ అండ్ టీ ద్వారా ఆ పనులు చేయించాను. కానీ గత పాలకులు వాటిని నిలిపి వేశారు. సత్యసాయి శత జయంతి ఉత్సవాలను 13 నుంచి 23వ తేదీ వరకూ నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, సవిత, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్ లతో కమిటీ వేశాం. సత్యసాయి ట్రస్టుతో కలిసి మంత్రుల కమిటీ శతజయంతి ఉత్సవాలను పర్యవేక్షిస్తుంది. అలాగే అభివృద్ధి పనులతో కదిరి నియోజకవర్గ స్వరూపాన్నే మారుస్తున్నాం. కదిరి శ్రీ లక్ష్మీ నర్సింహ క్షేత్రంలో మాఢ వీధుల అభివృద్ధితో పాటు దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసి దివ్య క్షేత్రంగా మార్చుతాం." అని ముఖ్యమంత్రి అన్నారు. అనంతరం ప్రజావేదిక సభలో పీ4 కార్యక్రమానికి సంబంధించి బంగారు కుటుంబాలను, మార్గదర్శులను సీఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్, ఎంపీ బీకే పార్థసారధి, మాజీ మంత్రి పరిటాల సునీత, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.















